శ్రీ చైతన్య పాఠశాల ముందు ఎస్ఎఫ్ఐ నాయకుల ధర్నా



నవతెలంగాణ-సిద్దిపేట

9వ తరగతి చదివే విద్యార్థులకి అడ్వాన్స్ టెస్ట్ పరీక్షలు జరుపుతున్న శ్రీ చైతన్యపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ధర్నా నిర్వహించినట్లు ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు బత్తుల అభిషేక్ భాను తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ 9వ తరగతి చదివే విద్యార్థులకు అడ్వాన్స్ టెస్ట్ పరీక్షలు నిర్వహిస్తూ, పదో తరగతి పుస్తకాలను ఇప్పుడే కొనాలని విద్యార్థుల తల్లి దండ్రులను ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. ఎంఈఓకు సమాచారం ఇచ్చినప్పటికీ ఎలాంటి చర్యలు చేపట్టలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫోన్ చేశాక కూడా రాకపోవడం వెనుక కార్పొరేట్ విద్యా సంస్థల నుంచి విద్యాశాఖ అధికారులకు ముడుపులు ముడుతున్నాయనే అనుమానం వ్యక్తమవుతుందన్నారు. విద్యార్థులకు అడ్వాన్స్ టెస్ట్ పరీక్షలు జరుపుతున్న శ్రీ చైతన్యపై చర్యలు తీసుకోవాలని, లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి చెప్యాల సంతోష్, నాయకులు ప్రవీణ్, విష్ణు, విష్ణు తేజ, నవదీప్ తదితరులు పాల్గొన్నారు.

పురుగుల మందు తాగి రైతు ఆత్మహత్య

నవతెలంగాణ-బెజ్జంకి

వ్యవసాయ సాగుకు తీసుకువచ్చిన అప్పులు, పిల్లల చదువుల ఫీజులు ఎలా చెల్లింపులు చేయాలనే బాధతో మనస్థాపానికి గురై ఆర్థిక ఇబ్బందులతో ఓ రైతు పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడి మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని ముత్తన్నపేట గ్రామంలో గురువారం చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం గాజ రవి(45) వ్యవసాయమే జీవనాధారంగా చేసుకుని జీవనం సాగిస్తున్నాడు. హైదరాబాద్ యందు కుమార్తె, కుమారుడు విద్యనభ్యసిస్తున్నారు. వారి చదువుల ఫీజులు, వ్యవసాయ సాగుకు తీసుకువచ్చిన అప్పులతో గత కొద్దిరోజులుగా మనస్థాపానికి గురవుతున్నాడు. ఇంట్లో ఎవరూ లేని సమయంలో పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. వ్యవసాయ బావి నుంచి వచ్చిన భార్య గమనించడంతో హుటాహుటిన చికిత్స కోసం అంబులెన్స్‌లో రవిని కరీంనగర్ ప్రభుత్వాస్పత్రికి తరలించారు. వైద్యులు పరీక్షించి మృతి చెందినట్టు తెలిపారు. మృతుని భార్య గాజ రేణుక పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్టు పోలీసులు తెలిపారు.

వేడిమిని తగ్గించడానికి మొక్కలు నాటడమే పరిష్కారం

ఐఐటీ ప్రొఫెసర్ సుబ్రహ్మణ్యం

నవతెలంగాణ-పటాన్‌చెరు



ప్రపంచ ఉష్ణోగ్రత 2050 నాటికి 1.5 డిగ్రీల సెల్సియస్, 2100 నాటికి 2-4 డిగ్రీల సెల్సియస్లు పెరుగుతాయనే అంచనా ఉందని, ఈ అసాధారణ వేడిమిని తగ్గించడానికి ప్రతి ఒక్కరూ తమకు వీలయినంతగా మొక్కలు నాటడం ఒక్కటే పరిష్కారమని ఐఐటీ హైదరాబాద్‌లోని రసాయన శాస్త్ర విభాగం ప్రొఫెసర్ సుబ్రహ్మణ్యం చల్లపల్లి సూచించారు. గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ లోని రసాయన శాస్త్ర విభాగం 'శక్తి, ఆరోగ్య సంరక్షణలో కొత్త సరిహద్దులు' అనే అంశంపై నిర్వహించిన ఒకరోజు సింపోజియంలో ఆయన ప్రధాన వక్తగా పాల్గొన్నారు. స్కాలర్ సైంటిఫిక్ సహ-సౌజన్యంతో నిర్వహించిన ఈ కార్యక్రమం శక్తి, ఔషధ రంగా లలోని ప్రముఖులను ఆహ్వానించి, ఈ కీలక రంగాలలో తాజా పురోగతులు, సవాళ్లపై లోతైన అవగాహనతో కూడిన చర్చల కు వేదికగా నిలిచింది. స్థిరమైన ఇంధన వనరుల అత్యవసర అవసరాన్ని ప్రొఫె సర్ సుబ్రహ్మణ్యం నొక్కి చెబు తూ, గ్రీన్ హైడ్రోజన్ సామర్థ్యాన్ని, పెరుగుతున్న ప్రపంచ ఉష్ణోగ్రతల ముఖ్యమైన సమస్యను ప్రముఖంగా ప్రస్తావి ంచారు. సాంప్రదాయ ఇంధనాలతో హైడ్రోజన్‌ను అనుసం ధానించడం యొక్క సాధ్యా సాధ్యాల గురించి ప్రొఫెసర్ చల్లపల్లి క్లిష్టమైన ప్రశ్నలను లేవనెత్తారు. శిలాజ ఇంధనాలపై ఆధారపడటాన్ని తగ్గించడానికి సహజ వాయువు, ఇథనాల్ తో హైడ్రోజన్‌ను కలపడం తక్షణ అన్వేషణకు ఆయ ఎన మద్దతు ఇచ్చారు. డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్ ఏపీఐ-పరిశోధన-అభివృద్ధి రసాయన శాస్త్ర అధిపతి, ఉపాధ్యక్షుడు డాక్టర్ రాకేశ్వర్ బండిచర్ ఈ సందర్భంగా 'ఫార్మా ఆవిష్కరణల'పై కీలకోపన్యాసం చేస్తూ, ఔషధ రంగంలో ఆవిష్కరణల పరివర్తన పాత్రను వివరించారు. ఆరోగ్య సంరక్షణ ఖర్చులను తగ్గించడం, అందుబాటును విస్తరిం చడం లక్ష్యంగా జెనరిక్ ఔషధాల వాడకం పెరగాలన్నారు. ప్రపంచ ఆరోగ్య పరిశ్రమ వేగంగా అభివృద్ధి చెందుతోందని, మనదేశం కూడా అందులో కీలక పాత్ర పోషిస్తోందని చెప్పారు. ప్రస్తుత పరిమాణం ప్రకారం మనది మూడో అతిపెద్ద ఔషధ మార్కెట్ అన్నారు. ప్రపంచంలోని ప్రతీ ఐదో జెనరిక్ ఔషధం భారతదేశంలో తయారైందేనని, అభివృద్ధి చెందుతున్న దేశాలలో అవసరమైన ఔషధాల లభ్యతకు మనదేశం గణనీయంగా దోహదపడుతోందని డాక్టర్ రాకేశ్వర్ తెలిపారు. కృత్రిమ మేధస్సు (ఏఐ), ఔషధ ఆవిష్కరణ గురించి డాక్టర్ రాకేశ్వర్ మాట్లాడుతూ.. ప్రాణాలను రక్షించే ఔషధాల అభివృద్ధిని వేగవంతం చేయడంలో జనరేటివ్ ఏఐ విప్లవాత్మక ప్రభావాన్ని ఆయన గుర్తించారు. ఏఐ-కనుగొన్న అణువుల కోసం ఒకటో దశ క్లినికల్ ట్రయల్స్ ప్రారం భించడం వంటి ఇటీవలి విజయాలను డాక్టర్ రాకేశ్వర్ ఉదహరించారు. రాబోయే విస్తారమైన ఉద్యోగ అవకాశా లను నొక్కి చెబుతూ, ఆవిష్కరణలకు శక్తివంతమైన సాధన ంగా ఏఐని స్వీకరించాలని వర్ధమాన శాస్త్రవేత్తలు ఆయన సూచించారు. తొలుత, సైన్స్ డీన్ ప్రొఫెసర్ కొల్లూరు శ్రీకృష్ణ అతిథులను స్వాగతించగా, పర్యావరణ శాస్త్ర అధ్యాప కురాలు డాక్టర్ ఉమాదేవి ఈ కార్యక్రమాన్ని సమ న్వయం చేశారు.ఇంధనం, ఆరోగ్య సంరక్షణలో ప్రపంచ సవాళ్లను పరిష్కరించడంలో సాంకేతికత యొక్క సామర్థ్యాన్ని ఉపయోగించుకోవడానికి పరిశోధకులు, పరిశ్రమ నిపుణులు చర్య లు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.



హరీశ్‌రావును కలిసిన బాల్ రెడ్డి బృందం



నవతెలంగాణ-జిన్నారం

మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావును బీఆర్ఎస్ మండల నాయకులు, మాజీ జడ్పీటీసీ కొలను బాల్ రెడ్డి బృందం గురువారం ప్రత్యేకంగా కలిసింది. ఈ సందర్భంగా వారిని హరీశ్‌రావు ఆత్మీయంగా పలకరించారు. బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు మహేందర్ తన జన్మదినం సందర్భంగా హరీశ్‌రావు ఆశీర్వాదం అందుకున్నారు. ఆయన్ను కలిసిన వారిలో జిన్నారం మండల మాజీ జడ్పీటీసీ కొలను బాల్ రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షులు రాజేష్, భీమ్రావు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

సెంకడియర్ పరీక్షకు పదిమంది గైర్హాజరు

నవతెలంగాణ-న్యాల్‌కల్

ఇంటర్ సెకండియర్ పరీక్షకు మండల వ్యాప్తంగా గురువారం పది మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. హద్నూర్ కాలేజీలో 131 మంది విద్యార్థుల గాను 128 మంది పరీక్ష రాశారు. ముగ్గురు విద్యార్థులు గైర్హాజరయ్యారు. న్యాల్‌కల్ ప్రభుత్వ కాలేజీలో 352 మంది విద్యార్థులకు గాను 345 మంది పరీక్ష రాయగా.. ఏడుమంది గైర్హాజరయ్యారని కాలేజ్ చీఫ్‌సూపరింటెండెంట్ అర్జున్, గోపాల్ తెలి పారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పరీక్షలు కట్టుదిట్టమైన భద్రత మధ్య జరుగుతున్నాయన్నారు. విద్యార్థులు పరీక్షా కేంద్రాల్లో అనుమతి లేని పెన్సిల్‌లు, వాచ్‌లను తీసుకెళ్లొద్దన్నారు. సీసీ కెమెరా నిఘాలో.. హద్నూర్ పోలీసుల పర్యవేక్షణలో పరీక్షలు జరుగుతున్నా యన్నారు.

జుల్కల్‌లో మెగా హెల్త్ క్యాంపు



నవతెలంగాణ-సంగారెడ్డి

సంపూర్ణ సురక్ష కేంద్రం ఆధ్వర్యంలో సంగారెడ్డి జిల్లా కంది మండలంలోని జుల్కల్ గ్రామంలో మెగా హెల్త్ క్యాంపును గురువారం నిర్వహించారు. డీపీఎం దానియేల్, కంది సూపర్‌వైజర్ మాదవి, ఆర్ఎంపీ డాక్టర్ సుదర్శన్ రెడ్డి, మాజీ సర్పంచ్ శివ కుమార్, జుల్కల్ సెక్రటరీ మధు సుధన్ రెడ్డి, ఏఎన్ఎం, ఆశా వర్కర్స్, ఐసీటీసీ కౌన్సిలర్ శ్రీవేణి, డీఎస్ఆర్‌సీ కౌన్సిలర్ సురేష్ బాబు హాజరయ్యారు. హెచ్ఐ బారిన పడకుండా ముందు జాగ్రత్తలు సూచించడమే సంపూర్ణ సురక్ష కేంద్రం ముఖ్య ఉద్దేశమని సంపూర్ణ సురక్ష కేంద్ర (ఐసీటీసీ) కౌన్సిలర్ ఎస్ పి. శ్రీవేణి అన్నారు. గ్రామస్థాయిలో పరీక్షలు నిర్వహించి పాజిటివ్‌గా వస్తే.. వారిని ఐసీటీసీ సెంటర్‌కు పంపించి ఏఆర్టి సెంటర్లో లింకు చేయాలని, నెగిటివ్గా ఉన్నట్లయితే వారిని సంపూర్ణ సురక్ష కేంద్రం లో జిల్లాలో అన్ని రకాల సుఖ లైంగిక వ్యాధులకు సంబంధించిన ఏ కేసునైనా సంపూర్ణ సురక్ష కేంద్రానికి తక్షణమే లింకు చేయాలని తెలిపారు.

దొంగతనం కేసులో ఇద్దరి రిమాండ్



నవతెలంగాణ-జోగిపేట

ఓ వ్యక్తి వద్ద నుంచి డబ్బులు దొంగతనం చేసిన సంఘటనలో ఇద్దరిని అదుపులోకి తీసుకొని రిమాండ్‌కు పంపినట్లు జోగిపేట ఎస్సై పాండు తెలిపారు. గురువారం ఇందుకు సంబంధించిన వివరాలు వివరించారు. పుల్కల్ మండలం బస్వాపూర్ గ్రామానికి చెందిన ఎర్ర గొల్ల అన్ను కిషోర్ జోగిపేటలోని వారి బంధువుల ఇంటికి ఆర్టీసీ బస్టాండ్ నుంచి నడుచుకుంటూ మార్కెట్ యార్డ్ వద్ద నుంచి వెళుతున్నాడు. ఈ నేపథ్యంలో అతని దగ్గరి నుంచి కర్ణాటకలోని భీమానగర్ బాల్కీ చెందిన శివకుమార్, జహీరాబాద్‌కు చెందిన ఇలాస్పూర్ ఆకాష్‌లు రూ.13,000 వేలు దొంగలించుకొని పారిపోయారు. గురువారం వారిని గుర్తించి విచారించడంతో దొంగతనం చేసినట్లు ఒప్పుకోవడంతో వారిని అదుపులోకి తీసుకొని రిమాండ్కు పంపుతున్నట్లు ఎస్ఐ తెలిపారు.

ఇసుక అక్రమ రవాణా చేస్తున్న ట్రాక్టర్లకు జరిమానా



నవతెలంగాణ-మద్దూరు

దూల్మిట్ట మండలంలోని జాలపల్లి గ్రామానికి చెందిన రెండు ఇసుక ట్రాక్టర్లను పట్టుకొని రూ.15 వేల ల జరిమానా విధించినట్లు తహసీల్దార్ మధుసూదన్, గురువారం విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దూల్మిట్ట మండలంలోని జాలపల్లి, గ్రామానికి చెందిన కొలిపాక స్వామి, వల్లపు అనిల్‌లు ట్రాక్టర్ల పై ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుకను అక్రమ రవాణా చేస్తున్న ట్రాక్టర్లను పట్టుకొని రూ.15 వేల జరిమానా విధించినట్లు ఆయన తెలిపారు.

చోరీకి పాల్పడిన వ్యక్తికి జైలు శిక్ష

నవతెలంగాణ-వర్గల్

మండలంలోని అనంతగిరి పల్లి గ్రామంలో గత సంవత్సరం అక్టోబర్ నెలలో చోరీ జరిగింది. చోరీకి పాల్పడిన వ్యక్తికి జరిమానా, జైలు శిక్ష పడినట్లు గౌరారం ఎస్సై కరుణాకర్ రెడ్డి తెలిపారు. చంద్‌ఖాన్ మక్త గ్రామానికి చెందిన సుధాకర్ అలియాస్ సురేష్ (30)ను అరెస్ట్ చేసి రిమాండ్‌కి తరలించారు. ఛార్జ్ షీట్ దాఖలు చేయగా న్యాయ విచారణ కొనసాగింది. గురువారం కేసుకు సంబంధించిన తీర్పు ను గజ్వేల్ అదనపు ప్రథమ శ్రేణి న్యాయమూర్తి ప్రియాంక ముద్దాయికి సంవత్సర కాలం జైలు శిక్ష, 1000 రూపాయలు జరిమానా విధించారు. ముద్దాయికి శిక్ష పడేలా చేసిన పీపీ విజయ సుధ, ఎస్సై కరుణాకర్ రెడ్డి, కోర్టు కానిస్టేబుల్ లక్ష్మీనారాయణ ను పై అధికారులు అభినందించారు.

డ్రాఫ్ట్ జీవోలను వెంటనే సవరించాలి

- సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు

నవతెలంగాణ-పటాన్‌చెరు



ప్రభుత్వం విడుదల చేసిన డ్రాఫ్ట్ జీవోలను వెంటనే సవరించాలని, కనీస వేతనం రూ.26 వేలు నిర్ణయించి ఇవా ్వలని సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. పటాన్‌చెరు డివిజన్ సీఐటీయూ కమిటీ ఆధ్వర్యంలో పటాన్‌చెరు పట్టణంలోని శ్రామిక్ భవన్ నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వ హించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన 73 షెడ్యూల్ ఎంప్లాయిమెంట్స్ డ్రాఫ్ట్ జీవోలను వెంటనే సవరించి కనీస వేతనం రూ.26 వేలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులను చైతన్యవంతం చేయడం కోసం మార్చి ఒకటి నుండి ఏడో తేదీ వరకు రాష్ట్రంలోని అన్ని పారిశ్రామిక ప్రాంతాలు, పరిశ్రమ కార్మికులతో పాటు బిల్డింగ్, కన్స్ట్రక్షన్ ట్రాన్స్పోర్ట్ ఇతర కార్మికులను చైతన్యవంతం చేయడం కోసం ప్రచార కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో 73 షెడ్యూల్డ్ ఎంప్లాయిమెంట్స్‌లో పనిచేస్తున్న కార్మికుల సంఖ్య దాదాపు కోటి 20 లక్షల మంది ఉన్నారన్నారు. కార్మి కుల వేతనాల పెంపుదల కోసం ప్రతి ఐదేండ్లకు ఒకసారి జీవోలను సవరించాలన్నారు. కానీ గత బీఆర్ఎస్, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం పరిశ్రమల యాజమాన్యాలకు లాభం చేకూరుస్తున్నారే తప్ప కార్మికులకు మాత్రం వేతనాలు పెంచడం లేదని విమర్శించారు. కనీస వేతనాల సలహా మండలి లో సిఐటియుకు ప్రాతినిధ్యం కల్పించకుండా రాష్ట్ర ప్రభుత్వం పక్షపాత ధోరణి వ్యవహరిస్తున్నదని ఆరోపించారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్లను ఏప్రిల్ ఒకటి నుంచి అమలు చేయడం కోసం తీవ్రంగా ప్రయత్నం చేస్తుందని, నాలుగు లేబర్ కోడ్లు అమలు అవుతే కార్మిక వర్గానికి ప్రశ్నించే అవకాశం ఉండదన్నారు. కార్మిక శాఖలు ఎక్కడ కనిపించవన్నారు. బీజేపీ ప్రభుత్వం మినిమం వేజ్ రోజుకు రూ.178 రూపాయలుగా నిర్ణయిం చిందని నెలకు రూ.4700 తో కార్మికులు ఏ విధంగా బతుకుతారని ప్రశ్నించారు. కాంగ్రెస్ బిజెపి పార్టీలు కార్మికుల పట్ల చిత్తశుద్ధి లేదని, బీజేపీ ప్రభుత్వం రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మికుల వేతనాలు సంక్షేమం కార్మిక చట్టాలపై తీవ్రమైన దాడి జరుగుతుందన్నారు. అందుకోసం కార్మికులను మరింత చైతన్య పరచడం కోసం సీఐటీయూ ఆధ్వర్యంలో ప్రచార కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని గుర్తు చేశారు. ఏడో తేదీన కలెక్టరేట్. కమిషనర్ కార్యాలయాల వద్ద జరిగే నిరసన కార్యక్రమాలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం సీఐటీ యూ జిల్లా ఉపాధ్యక్షులు పి పాండురంగారెడ్డి, బి నాగేశ్వ రరావు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మని రాజు, శ్రీధర్, వెంకటేశ్వరరావు,రామకృష్ణ, అశోక్, రామచందర్, రామ చంద్రమూర్తి,నారాయణ,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ కార్మికులకు భద్రత కల్పించాలి

గ్రామపంచాయతీ కార్మికుల యూనియన్ రాష్ట్ర కార్యదర్శి పాలడుగు సుధాకర్

నవతెలంగాణ-సంగారెడ్డి



గ్రామపంచాయతీ కార్మికులకు భద్రత కల్పించాలని, ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా పనిలో నుంచి తొలగించిన వారిపైన చర్యలు తీసుకోవాలని గ్రామ పంచాయతీ కార్మికుల యూనియన్ రాష్ట్ర కార్యదర్శి పాలడుగు సుధాకర్ డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ యూనియన్ ఆధ్వర్యంలో కలెక్టర్ డీపీఓను గురువారం కలిశారు. ఈ సందర్భంగా పాలడుగు సుధాకర్ మాట్లాడుతూ.. సంగారెడ్డి జిల్లాలోని బీమ్ర గ్రామపంచాయతీల్లో జీపీ వర్కర్లుగా గత 20, 25 ఏండ్ల నుంచి చాలీచాలని వేతనంతో పనులు చేస్తూ ఎప్పటికైనా తమకు ఉద్యోగ భద్రత వేతనాలు పెరుగుతాయని ఆశతో ఉన్నారన్నారు. ఈ క్రమంలోనే రాష్ట్ర ప్రభుత్వం వివిధ శాఖల్లో పాత కార్మికుల తొలగింపు అదనపు కార్మికుల నియామకాలు చేపట్టొద్దని ముందస్తు సమాచారం ఇవ్వకుండా తొలగించొద్దని తెలియజేసినప్పటికీ నిబంధనలకు విరుద్ధంగా నలుగురు కార్మికులను తొలగించడం సరికాదన్నారు. కంగ్టి గ్రామ పంచాయతీలో సరిక్ సిద్ధప్ప, కిందిదొడ్డి విద్యావతి, మెత్రి మాదప్పలను తీసివేయడంతో ఎంపీడీవో సత్తయ్యతో అనేక సార్లు తమకు జరిగిన అన్యాయాన్ని వారు వివరించారన్నారు. అయితే వయసు 60 ఏండ్లు దాటిపోయిందని.. వారి స్థానంలో కొత్తవారిని నియమిస్తామని ఎంపీడీఓ చెప్పారన్నారు. కుటుంబ సభ్యు లకు కూడా అవకాశం ఇవ్వకుండా కొత్తవారిని తీసుకు న్నారని.. ఈ విషయాన్ని కూడా ఎంపీడీవో దృష్టికి తీసుకెళ్ళినా ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం సరికాద న్నారు. పై అధికారులు వెంటనే స్పందించి వయసు అయిపోయిన కార్మికుల కుటుంబ సభ్యులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీలో తొలగించిన పేర్లను వెంటనే యథావిధిగా ఎక్కించాలని తీర్మానం చేయకుండా కొత్త పేర్లు ఎలా ఎక్కిస్తారని ప్రశ్నించారు. కారణం లేకుండా కార్మికులను తీసేశారని చెప్పినా పట్టించుకోని ఎంపీడీవో పై చర్యలు తీసుకోవాలన్నారు. లేనిపక్షంలో మండల వ్యాప్తంగా ఉన్న కార్మికులను ఏకం చేసి ఎంపీడీవో కార్యాలయాల ముందు ధర్నాలు సమ్మెలు చేపట్టడానికి కూడా వెనకాడబోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ డివిజన్ నాయకులు సతీష్, మండల నాయకులు శివరాజ్, గ్రామ పంచాయతీ కార్మికులు సిద్ధప్ప, శంకర్, విద్యావతి, మాధప్ప తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి

సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి బీరం మల్లేశం

మహిళల హక్కులకై పోరాటానికి సిద్ధం కావాలని పిలుపు

నవతెలంగాణ-సంగారెడ్డి



మహిళలకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని.. పని ప్రదేశాల్లో మహిళలకు రక్షణ కల్పించాలని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి బీరం మల్లేశం డిమాండ్ చేశారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా స్థానిక సుంద రయ్య భవన్ నుంచి ఐబి వరకు సీఐటీయూ ఆధ్వర్యంలో గురువారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మతోన్మాదాన్ని పెంచి పోషిస్తున్న నేటి దేశ పాలకులకు శ్రమన్నా, శ్రమ చేసే మహిళన్నా గౌరవం లేద న్నారు. మహిళా హక్కులు మానవ హక్కుల్లో భాగమనే విష యం మర్చిపోతున్నారన్నారు. ముఖ్యంగా బీజేపీ ప్రభుత్వం మహిళల హక్కులను హరిస్తుందన్నారు. దేశవ్యాప్తంగా మహిళలు, పిల్లలపై లైంగిక దాడులు, హింస బాగా పెరిగి పోయింద న్నారు. మహిళలకు సమాన హక్కులు, శ్రమకు తగ్గ గుర్తింపు, సమాన పనికి సమాన వేతనం, చట్ట సభల్లో 33 శాతం రిజర్వేషన్ల అమలు, ఇవేవీ ప్రభుత్వాలకు పట్టడం లేదని మండిపడ్డారు. ప్రభుత్వాలు మారినా మహిళల బతు కులు మారడం లేదన్నారు. సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి. సాయిలు మాట్లాడుతూ.. దశాబ్దాల కాలం నుండి మహిళలు అనేక రంగాలలో పనిచేస్తున్నా సమాన పనికి సమాన వేతనం ఇవ్వకపోవడం చాలా దారుణమన్నారు. ప్రభుత్వాలు మహిళలకు చాలా చేస్తున్నామని చెప్తున్నారు తప్ప ఇక్కడేసిన గొంగడి అక్కడనే ఉన్నదన్నారు. మహిళలు అన్ని రంగాల్లో ముందు ఉండాలంటే వారికి రక్షణ ఉండాలన్నారు. మహిళల సమస్యలు పరిష్కారం చేయకపోతే మహిళలకు రక్షణ కల్పించకపోతే అంతర్జాతీయ మహిళా దినోత్సవం స్ఫూర్తితో దేశవ్యాప్తంగా ఉద్యమాలు నిర్వ హిస్తామని ప్రభుత్వాలను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎం.యాదగిరి సీఐటీ యూ నాయకురాలు వరలక్ష్మి వీరమణి, లక్ష్మి మరి యమ్మ, రమా దేవి మంజుల, సునీత, లక్ష్మి నరసమ్మ, రాజేశ్వరి, మల్లమ్మ ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

ప్యారానగర్‌లో రైతుల భూముల కోసం సర్వే



నవతెలంగాణ-గుమ్మడిదల

హైకోర్టు ఆదేశాలతో రెవిన్యూ సిబ్బంది, జిల్లా ఏడి సర్వే బృందం కలిసి ప్యారానగర్ రైతుల భూముల కోసం గురువారం సర్వే నిర్వహించినట్టు తహసీల్దార్ గంగాభవాని తెలిపారు. అయితే అక్కడి రైతులు వారికి అనుకూలంగా సర్వే నిర్వహించాలని డిమాండ్ చేశారని.. అలా చేయలేమంటూ జిల్లా రెవెన్యూ మ్యాప్‌ల ప్రకారం సర్వే నిర్వహించి మీ భూములను చూపించే విధంగా సర్వే నిర్వహిస్తున్నామని అధికారులు చెప్పారన్నారు. దాంతో నిరాకరించిన రైతులు అక్కడినుంచి వెనుతిరిగి వెళ్ళిపోయారన్నారు.

ఈ విషయమై అర్హులైన పట్టేదారుల వివరణ కోరగా.. ప్యారానగర్ రెవెన్యూ రికార్డు ప్రకారం సర్వే నిర్వహించడం లేదని అక్కడికి వచ్చిన రెవెన్యూ అధికారులను ప్రశ్నించగా.. ఎలా నిర్వహించాలో తమకు తెలుసు అని, ప్రభుత్వ ఆదేశాలతో మ్యాప్ ప్రకారం రెవెన్యూ నిర్వహిస్తామని చెప్పా రన్నారు. ఉన్నత న్యాయస్థానం ఇచ్చిన ఆదేశాలు ధిక్కరిస్తూ సర్వే నిర్వహి స్తున్నారని.. అలాగే సర్వే పూర్తయ్యేంతవరకు ఎలాంటి పనులు నిర్వహించొద్దని న్యాయ స్థానం ఆదేశాలున్నా బేఖాతర్ చేస్తూ డంపింగ్ యార్డ్ పనులు చేపడుతూనే ఉన్నారన్నారు. ఈ విషయమై ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని.. అందుకే సర్వేను నిరాకరిస్తూ తిరిగి వెళ్లిపోయా మన్నారు. మరోపక్క 29వ రోజు నిరవధిక సమ్మెలో భాగంగా గుమ్మడిదల మున్సిపల్ కేంద్రంలో హమాలీ యూనియన్ బొంతపల్లి, నల్లవల్లి కొత్తపల్లి గ్రామాల ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొన్నారు.

సర్వేలో పాల్గొన్న ఉపాధ్యాయులకు రెమ్యూనరేషన్ చెల్లించాలి

టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వై.జ్ఞాన మంజరి

నవతెలంగాణ-సంగారెడ్డి



కుల గణన సర్వేలో పాల్గొన్న ఉపాధ్యాయులకు రెమ్యూనరేషన్ చెల్లించాలని, ఎస్ఎస్‌సి స్పాట్-2024లో పాల్గొన్న ఉపాధ్యాయుల రెమూ నరేషన్స్ ఇవ్వాలని టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వై.జ్ఞాన మంజరి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం టీఎస్‌యూటీఎఫ్ ఆధ్వర్యంలో కలెక్టర్ క్రాంతి వల్లూరుకి, ఏవో పరమేశంకు వినతిపత్రం అందజేశారు. సీపీఓ హైదరాబాద్‌ను ఫోన్ ద్వారా సంప్రదించగా వారు గత రెండు నెలల ముందే అన్ని జిల్లాలకు సంబంధించిన సర్వే రెమ్యూనరేషన్స్ పంపడం జరిగిందని తెలిపారు. అయినా అందకపోవడంలో లోపం ఎక్కడుందో పరిశీలించి వెంటనే ఉపాధ్యాయులకు ఇప్పించాలని కోరారు. ఈ సందర్భంగా జ్ఞానమంజరి మాట్లాడుతూ.. ఎస్ఎస్‌సి స్పాట్ నిర్వ హించిన ఉపాధ్యాయులకు ఏడాది కావస్తున్నా రెమ్యూనరేషన్ ఇప్పటి వరకు అందకపోవడం శోచనీయమన్నారు. వెంటనే ఇప్పించాలని జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లును కోరారు. ఎస్ఎస్‌సి స్పాట్ రెమినేషన్స్ మిగతా అన్ని జిల్లాల్లో చెల్లించారని.. కానీ సంగారెడ్డి జిల్లాలో చెల్లించకపోవడానికి, జాప్యం కావడానికి కారణ మేమిటని ప్రశ్నించారు. వెంటనే ఎస్ఎస్సి స్పాట్ రెమినేషన్ చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌యూటీ ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.సాయిలు, జిల్లా కోశాధికారి పి. శ్రీనివాసరావు, కార్యదర్శి బి. సాయితేజ, నాయకులు జీ. ప్రభాకర్ బి .కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

తారురోడ్డు త్వరగా పూర్తి చేయాలని గ్రామస్థుల నిరసన

నెలలు గడిచిన పూర్తికాని బీటీ రోడ్డు పనులు

నవతెలంగాణ-కోహెడ

మండల కేంద్రం నుండి కోహెడ క్రాస్ రోడ్డు వరకు డబుల్ రోడ్డు విస్తరణ పనులు ఆలస్యంగా జరుగుతున్నాయని త్వరగా పూర్తి చేయాలంటూ గురువారం వెంకటేశ్వరపల్లి గ్రాస్థులు రోడ్డుపై వాహనాలను నిలిపి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొద్ది నెలలుగా రోడ్డు పనులు జరుగుతుండడంతో రోడ్డుపై దుమ్ము దూళి ఇండ్లలోకి చేరి గ్రామస్థులు అనారోగ్యం పాలవుతున్నారన్నారు. కంకర రాళ్ళు తేలి ఉండడంతో బాటసారులకు గాయాలై ఇబ్బందులను ఎదుర్కోంటున్నప్పటికి అధికారులు పట్టించుకోవడం లేదని అసహనం వ్యక్తం చేశారు. రోడ్డు కాంట్రాక్టర్ వెంటనే రోడ్డు పనులను పూర్తి చెసేలా సంబంధిత అధికారులు, నాయకులు చొరవ తీసుకోవాలన్నారు. ఇంటర్మిడియట్ విద్యార్థుల పరీక్షలను దృష్టిలో ఉంచుకొని వారికి ఇబ్బంది కలగకుండా ఉండేందుకు కొద్ది సమయంలోనే నిరసన విరమించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు కంది సతీష్‌రెడ్డి, అనుమండ్ల శ్రీనివాస్‌రెడ్డి, దానబోయిన శరత్, పండుగ సంజీవ్, శ్రీనివాస్‌రెడ్డి, సంపత్, మల్లారెడ్డి, మల్లయ్య, లక్ష్మారెడ్డి, సత్తిరెడ్డి, రాజ్‌కుమార్, లచ్చయ్య, సంజీవ్, సంపత్, సంజీవరెడ్డి, శ్రీనివాస్, మహేందర్, అనిల్, షబ్బీర్, ఖాసీం, సంపత్‌రెడ్డి, మల్లయ్య, అరుణ్, సంపత్, కిరణ్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



ఉల్లాస్ మాదిగ ఆధ్వర్యంలో డప్పుల ప్రదర్శన

నవతెలంగాణ-జహీరాబాద్



పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ ఇచ్చిన కార్యాచరణలో భాగంగా జహీరాబాద్ పట్టణ కేంద్రంగా ఐబీ నుంచి అంబేద్కర్ కూడలి వరకు ఉల్లాస్ మాదిగ ఆధ్వర్యంలో గురువారం డప్పుల ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా మహాజన సోషలిస్ట్ పార్టీ జిల్లా అధ్యక్షులు అబ్రహం మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ఎం చంద్ర లు మాట్లాడుతూ.. ఎస్సీ వర్గీకరణ కోసం పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో 30 ఏండ్లుగా.. మాదిగలకు న్యాయంగా జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్ వాటా రావాలని పోరాటం చెస్తున్నట్టు చెప్పారు. తెలంగాణాలో అత్యధికంగా జనాభా ఉన్న మాదిగలకు 11 శాతం రావాల్సి ఉండగా కమిషన్‌లో ఉన్న లోపం కారణంగా మాదిగలకు 9 శాతం మాత్రమే వచ్చిందని దానిని వెంటనే సవరించి మాదిగల జనాభా ప్రకారం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం చేపట్టబోయే మంత్రివర్గ విస్తరణలో మాదిగలకు రెండు మంత్రి పదవులు ఇవ్వాలని లేని పక్షంలో మందకృష్ణ మాదిగ నాయకత్వంలో మరో ఉద్యమానికి సిద్ధమవుతమని హెచ్చరించారు. ఉమ్మడి ఎస్సీలను మూడు గ్రూపులుగా కాకుండా గతంలో ఉండే విధంగా నాలుగు ఏబీసీడీ లుగా వర్గీకరణ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జహీరాబాద్, ఝరాసంగం, కోహీర్ మండల అధ్యక్షులు టీంకు మాదిగ, మైకల్ మాదిగ, రవి మాదిగ, రాంచందర్, జిల్లా అధ్యక్షులు, ఎమ్మెఎస్పీ జిల్లా ఉపాధ్యక్షులు జైరాజ్ మాదిగ, నవీన్ కుమార్ ఎంఆఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ,మంచేందర్ , జైరాజ్, భాస్కర్ జెడ్పీటీసీ, శ్రీనివాస్,ప్రవీణ్‌ఏఈ, నర్సింములు,రాజు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సంగారెడ్డి
2
శుక్రవారం | 07 మార్చి 2025 | www.navatelangana.com

వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే

నవతెలంగాణ-కల్హేర్



మండలంలోని కృష్ణాపూర్ గ్రామానికి చెందిన బల్లెపు బాలయ్య కూతురు వివాహం కామారెడ్డి జిల్లా మండల కేంద్రమైన పిట్లంలోని రాజరాజేశ్వర ఫంక్షన్ హాల్‌లో గురువారం ఘనంగా జరిగింది. ఈ వివాహ కార్యక్రమానికి నారాయణఖేడ్ మాజీ శాసన సభ్యులు మహారెడ్డి భూపాల్‌రెడ్డి హాజరై నూతన వధూ వరులను ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కల్హేర్ మండలంలోని మార్డి గ్రామానికి చెందిన గుర్రపు రాములు కుమారుని వివాహ కార్యక్రమానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో నారాయణ, సాయిగొండ, శ్రీనివాస్, ప్రశాంత్ సాగర్, మల్లేష్, నరసింహులు యాదవ్, వెంకటేశం, శ్రీకాంత్, హనుమాన్లు, శ్రీకాంత్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

రాచన్న స్వామి ఆలయంలో గిరిధర్‌రెడ్డి ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-జహీరాబాద్, కోహిర్



కోహిర్ మండలంలోని బడంపేట్ గ్రామంలో జరుగుతున్న శ్రీ రాచన్న స్వామి జాతర మహోత్సవంలో తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మెన్ యన్.గిరిధర్ రెడ్డి పాల్గొన్నారు. ఆలయ అర్చకులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రాచన్న స్వామికి పాలాభిషేకం చేసి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ సిబ్బంది, కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించి స్వామి తీర్థప్రసాదాలు అందజేశారు. అంతకుముందు ఆలయ చైర్మెన్‌తో మాట్లాడి భక్తులకు ఏ విధమైన ఆటంకాలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో, జహీరాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పి.నర్సింహారెడ్డి, చిరాకుపల్లి మాజీ సర్పంచ్ నరసింహారెడ్డి, కోహిర్ మాజీ ఎంపీపీ షౌకత్ అలీ, జగదీశ్వర్ రెడ్డి, ఆలయ ఉత్సవ కమిటీ అధ్యక్షులు దయానంద్ పాటిల్ తదితరులు పాల్గొన్నారు.



గృహ ప్రవేశ వేడుకల్లో పాల్గొన్న ఎంపీ

నవతెలంగాణ-న్యాల్‌కల్

మండలంలోని రేజింతల్ గ్రామానికి చెందిన శంకర్ నూతన గృహప్రవేశ వేడుకలో ఎంపీ సురేష్ కుమార్ షెట్కర్ పార్టీ నాయకులతో కలిసి పాల్గొన్నారు. శంకర్ కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీని వారు శాలువాతో సత్కరించారు. ఎంపీ వెంట కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డి, మండల సీనియర్ నాయకులు కొత్తపల్లి భాస్కర్ రెడ్డి, చంద్రప్ప, తిరుపతి రెడ్డి, సిద్ధి లింగయ్య స్వామి, సొసైటీ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, తిరుపతి రెడ్డి, సిరాజోద్దీన్, యూనుస్ తదితరులున్నారు.



రూ.80 వేల ఎల్‌ఓసీ అందజేత

నవతెలంగాణ-పటాన్‌చెరు

ఆపత్కాల సమయంలో నిరుపేదలకు కార్పొరేట్ వైద్యం అందించడంలో ముఖ్యమంత్రి సహాయనిధి అండగా నిలుస్తోందని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి తెలిపారు. పటాన్‌చెరు డివిజన్‌కి చెందిన వికాస్ కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. మెరుగైన వైద్యం కోసం స్థానిక ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి ద్వారా సీఎంఆర్ఎఫ్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఈ మేరకు మంజూరైన రూ.80 వేల ఎల్ఓసిని వికాస్ కుటుంబ సభ్యులకు అందజేశారు.



వివిధ శుభకార్యాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

నవతెలంగాణ-జహీరాబాద్

స్థానిక బసవ ఫంక్షన్‌హాల్‌లో పొట్పల్లి గ్రామానికి చెందిన చంద్రశేఖర్ మనువడి డోలా రోహన కార్యక్రమం గురువారం జరిగింది. ఈ వేడుకలో జహీరాబాద్ శాసనసభ్యులు కోనింటి మాణిక్‌రావు డీసీఎంఎస్ చైర్మెన్ శివ కుమార్‌తో కలసి పాల్గొని.. చంద్రశేఖర్ కుటుంబానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మెన్ గుండప్ప, మాజీ ఆత్మ చైర్మెన్ విజయ్ కుమార్, పార్టీ ఝరాసంఘం మండలాధ్యక్షులు వెంకటేశం, జహీరాబాద్ మండలాధ్యక్షులు తట్టు నారాయణ, మొగుడంపల్లి మండలాధ్యక్షులు సంజీవ్‌రెడ్డి, ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు మోహన్, ప్యాక్స్ చైర్మెన్ మచ్చేందర్ తదితరులు పాల్గొన్నారు.



కొత్త ప్రభాకర్‌రెడ్డి కూతురు వివాహ వేడుకలో ఎమ్మెల్యే

నవతెలంగాణ-జహీరాబాద్

దుబ్బాక శాసనసభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి కూతురి వివాహ వేడుకలో జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్‌రావు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు, సంగారెడ్డి శాసన సభ్యులు చింతా ప్రభాకర్,యువనాయకులు మిథున్‌రాజ్‌తదితరులు పాల్గొన్నారు.

అతిథి గృహం నుంచి కూలీలను పంపించిన అధికారులు

నవతెలంగాణ-మునిపల్లి

నవతెలంగాణ స్పందన

'అతిథి గృహమా?..అద్దె భవనమా?' అనే శీర్షికన నవతెలంగాణ దినపత్రికలో గురువారం ప్రచురితమైన వార్తకు అధికారులు స్పందించారు. అతిథి గృహంలో ఉంటున్న కూలీలను తహసీల్దార్ ఖాళీ చేయించి.. ఆ భవనాన్ని తన స్వాధీనంలోకి తీసుకున్నారు. వివరాల్లోకి వెళితే బుదేరా మహిళా డిగ్రీ కళాశాల చుట్టూ ప్రహరీ నిర్మాణం కోసం పనిచేసేందుకు పశ్చిమ బెంగాల్ నుంచి కూలీలు వచ్చారు. వారు ఉండేందుకు బుదేరాలోని ప్రభుత్వ విశ్రాంతి భవనాన్ని కొందరు వారికీ ఇచ్చారు. దాంతో ప్రభుత్వ సొమ్ము దుర్వినియోగం అవుతుందని.. ఇది అతిథి గృహమా అద్దె భవనమా అని నవతెలంగాణ దినపత్రికలో కథనం ప్రచురితం కాగా అధికారులు స్పందించారు. అతిథి భవనం బాధ్యతలను తహసిల్దార్ ఆశాజ్యోతికి అప్పజెప్పినట్లు తెలిసింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఈ భవనం ఇదివరకు ఆర్అండ్‌బి ఆధీనంలో ఉండేదన్నారు. కాగా ఈ భవనాన్ని ఎవరైనా స్వప్రయోజనాల కోసం ఉపయోగిస్తే కఠిన చర్యలు తీసుకుంటా మని హెచ్చరించారు. కాగా అతిథి గృహం నుంచి కూలీలను బయటికి పంపించి తాళం వేయించారు.



ఘనంగా శ్రీ లక్ష్మి నరసింహ స్వామీ విగ్రహ ప్రతిష్టాపన

నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

బొల్లారం మున్సిపల్ పరిధిలోని గాంధీనగర్ కాలనీలో శ్రీ లక్ష్మి నరసింహ స్వామీ విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం దర్పల్లి లక్ష్మణా చారి, స్థానిక వేద పండితులు దబ్బెట నారాయణ చార్యులు, విగ్రహ దాతలు, గ్రామ పెద్దలు అంతిరెడ్డి గారి రామచంద్రారెడ్డి, లక్ష్మి దంపతులు ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. విగ్రహ ప్రతిష్ట మహోత్సవం అనంతరం గురువారం గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అన్నదాన కార్యక్రమం చేపట్టారు. సాయంత్రం ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

భయపెడుతున్న విద్యుత్ ప్రమాదాలు



- ప్రతీయేడు తీగల రాపిడితో అగ్నిప్రమాదాలు
- దెబ్బతింటున్న పంటలు..
- భయాందోళనలో రైతులు
- ముందస్తు జాగ్రత్త చర్యలకు ప్రభుత్వం నిధులు కేటాయిస్తున్నా.. క్షేత్రస్థాయిలో అమలు శూన్యం
- తీవ్రంగా నష్టపోతున్న అన్నదాతలు

నవతెలంగాణ-జహీరాబాద్

విద్యుత్‌శాఖలో సమస్యల్లేకుండా నిరంతర విద్యుత్ సరఫరా చేయాలని.. విద్యుత్ ప్రమాదాలను నివారించేందుకు ప్రతీయేడు ప్రభుత్వం కోట్ల రూపాయలు వెచ్చిస్తున్నది. అయితే కిందిస్థాయి సిబ్బంది నిర్లక్ష్యమా? అవగాహన లోపమా.. తెలియదు కానీ రైతులకు మాత్రం విద్యుత్ ప్రమాదాలు తప్పట్లేదు. ప్రతీయేడు విద్యుత్ తీగల రాపిడి కారణంగా డివిజన్ పరిధిలో వేల ఎకరాల్లో వివిధ రకాల పంటలు విద్యుత్ ప్రమాదంతో అగ్నికి ఆహుతి అవుతున్నాయి. పలు గ్రామాల్లో విద్యుత్ ప్రమాదాలు సంభవించి పశువులు సైతం మృత్యువాత పడుతున్నాయి. ప్రతీయేడు ఇది పునరావృతం అవుతున్నా.. పరిష్కరించడంలో అధికారులు విఫలం అవుతున్నారు. విద్యుత్ శాఖలో అనుకున్న స్థాయిలో సిబ్బందిని ఏర్పాటు చేసి మరమ్మతులకు సామగ్రిని సైతం ప్రభుత్వమే శాఖ పరంగా సరఫరా చేస్తున్నది. అయినప్పటికీ విద్యుత్ ప్రమాదాలు నివారించడంలో అధికారులు ఎందుకు విఫలమవుతున్నారనేది ప్రశ్నార్థకంగా మారింది.

జహీరాబాద్ డివిజన్ పరిధిలో 34 సబ్‌స్టేషన్‌లు ఉన్నప్పటికీ విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం కారణంగా లక్షల రూపాయల పంటలు అగ్నికి ఆహుతై బూడిదవుతున్నాయి. అకస్మాత్తు విద్యుత్ ప్రమాదాల వల్ల డివిజన్ పరిధిలో చెరుకు తోటలు, జొన్న పంటతోపాటు పండ్ల తోటలు దెబ్బతిన్నాయి. అంతేకాకుండా ఆ పంటల్లో వేసిన లక్షల రూపాయల విలువ గల డ్రిప్ సామాగ్రి సైతం కాలి బూడిద అవుతున్నాయి.

జహీరాబాద్, మొగుడంపల్లి, న్యాల్కల్, ఝరాసంఘం, కోహిర్, రాయికోడ్ మండలాల్లో తరచూ విద్యుత్ ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి. ఇప్పటికే ప్రభుత్వం గ్రామాల్లో ఉన్న ఇనుప స్తంభాలన్నింటినీ తొలగించినా..వైర్లను సరైన విధంగా బిగించకపోవడంతో ఈదురుగాలులు వచ్చినప్పుడు వైర్లు ఒకదానికొకటి తగిలినిప్పురవ్వలు రావడంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. దాంతో పంటలు అగ్నికి ఆహుతి అవుతున్నాయని రైతులు ఆందోళన చెందుతున్నారు.

ఇటీవల జరిగిన ప్రమాదాలు.. దగ్ధమైన పంటలు

గత నెలలో మొగడంపల్లి మండలంలోని ఇప్పేపల్లి గ్రామ పరిధిలో జరిగిన విద్యుత్ ప్రమాదం వల్ల 50 ఎకరాల్లో చెరుకు తోట దగ్ధమైంది. పదిమంది రైతులకు సంబంధించి కోటి రూపాయలపైనే నష్టం జరిగినట్టు అధికారులు అంచనా వేశారు. ఆ సంఘటన మరువ కముందే అదే గ్రామంలో దత్తప్పకు చెందిన చెరుకు తోట దగ్ధమై సుమారు రెండు లక్షల పైగా ఆస్తి నష్టం జరిగింది. గౌషాబాద్ గ్రామంలోని సంజీవరెడ్డి చెరుకు తోట దగ్ధమైంది. అంతకాకుండా చెరుకును తరలించడానికి వచ్చిన లారీ సైతం కాలిపోయి భారీ మొత్తంలో నష్టం జరిగింది. న్యాల్కల్ మండలంలోని హద్నూర్ గ్రామంలో 11 ఎకరాల చెరుకు తోట దగ్ధమై మల్లికార్జున్, బసవరాజ్, యాదుల్లా అనే రైతుల కు సంబంధించి.. సుమారు 20 లక్షలకు పైగా నష్టం జరిగినట్టు అధికారులు అంచనాలు వేశారు. జహీరాబాద్ మండలంలోని అల్గోల్, కొత్తూరు, బూచిరెల్లి, జరాసంఘం మండలంలోని ఎలుగోయి, చిల మామిడి, మాచరూర్ గ్రామాల్లో కూడా విద్యుత్ ప్రమాదాలతో పంటలు నష్టపోయినట్టు తెలుస్తుంది.



పంటలకు తీవ్ర నష్టం జరుగుతుంది



తరచూ విద్యుత్ ప్రమాదాలు సంభవించి పంటలు నష్టపోతున్నాం. ఈ విషయమై ఇదివరకే విద్యుత్ అధికారులకు రాతపూర్వకంగా ఫిర్యాదు చేసినా.. ఏ విధమైన చర్యలు చేపట్టలేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించాలి.

-గోపాల్ నాయక్, రైతు

మరమ్మతులకు ప్రతిపాదనలు పంపించాం



డివిజన్ పరిధిలోని వ్యవసాయానికి విద్యుత్ సరఫరా చేసే లైనులకు సంబంధించి ఆయా డివిజన్ల ఏఈల నుంచి డీలర్ నుంచి ప్రతిపాదనలు తీసుకున్నాం. అన్నింటినీ క్రోడీకరించి ఉన్నత అధికారులకు నివేదిక ఇస్తాం. ఇప్పటికే డివిజన్ పరిధితోపాటు నూతన లైన్ల నిర్మాణానికి మంజూరు తీసుకొని టెండర్లు పిలవడం జరిగింది.

- లక్ష్మణ్, డీఈ

ఫిర్యాదు చేసినా పట్టించుకోవట్లేదు



ఎన్నో ఏండ్ల క్రితం వేసిన విద్యుత్ లైన్‌లకు కనీసం మరమ్మత్తులు చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో తరచూ ప్రమాదాలు జరిగి.. పంటలు కాలి బూడిదవుతున్నాయి. నష్టపోయిన అధికారులకు విద్యుత్ శాఖ తరపున నష్టపరిహారం అందించాలి. వ్యవసాయ పొలాల వద్ద గల ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద జాగ్రత్త చర్యలు చేపట్టాలి. పలు తాండాల్లో సింగిల్ ఫేస్ కరెంటు సరఫరా చేయడంతో ప్రమాదాలు జరుగుతున్నాయని అధికారులకు చెప్పినా పట్టించుకోవట్లేదు.

-బి.రామచందర్, సీపీఐ(ఎం) ఏరియా కార్యదర్శి

డ్రైవింగ్‌తో మహిళల్లో ఆత్మవిశ్వాసం పెంపొందుతుంది

కలెక్టర్ క్రాంతి వల్లూరు

నవతెలంగాణ-సంగారెడ్డి



మహిళలు డ్రైవింగ్ నేర్చుకుంటే వారిలో ఆత్మవిశ్వాసం పెంపొందుతుందని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ, మెప్మా ఆధ్వర్యంలో మహిళల కోసం చేపట్టిన డ్రైవింగ్ శిక్షణ ముగింపు కార్యక్రమంలో గురువారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. సంగారెడ్డి జిల్లా హైదరాబాద్ మెట్రో నగరానికి హైటెక్ సిటీ ప్రాంతానికి దగ్గరగా ఉండటంతో మహిళా డ్రైవర్లకు మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. మహిళలు డ్రైవింగ్ శిక్షణలో నైపుణ్యం సాధించడం వల్ల ప్రతినెల రూ.15 నుంచి 20వేల వరకు ఆదాయం పొందే వెసులుబాటు కలుగుతుందన్నారు. డ్రైవింగ్ శిక్షణలో మంచి నైపుణ్యం సాధించాలని మహిళకు సూచించారు. మహిళలు క్యాబ్ డ్రైవర్లుగా ఉంటే అందులో ప్రయాణించే మహిళలకు భద్రత ఉంటుందన్నారు. నైపుణ్యం తమ భర్త, కుమారుడు వాహనం నడిపిస్తే రాదని, ప్రయాణించే మహిళలు స్టీరింగ్ పట్టడం వల్ల మహిళల ఆత్మవిశ్వాసం పెరుగుతుందన్నారు. క్యాబ్ డ్రైవర్లకు డిమాండ్ ఉందన్నారు. డ్రైవింగ్ శిక్షణలో నైపుణ్యం సాధించిన వారికి వివిధ క్యాబ్ సర్వీసెస్ సంస్థలతో, ఇతర ప్రైవేట్ సంస్థలు, ఫైనాన్షియల్ డిస్టిక్ లోని పెద్దపెద్ద కార్పొరేట్ సంస్థలతో మాట్లాడి ఉపాధి లభించేలా చూస్తామన్నారు. మహిళా క్యాబ్ డ్రైవర్ స్వయం ఉపాధి పొందేలా జిల్లా యంత్రాంగం కృషి చేస్తున్నారన్నారు. వివిధ స్వయం ఉపాధి పథకాల ద్వారా శిక్షణ పొందిన మహిళ డ్రైవర్లకు ఇప్పించేలా కృషిచేయునట్లు తెలిపారు. ఈ శిక్షలను మహిళలు సద్వినియోగం చేసుకొని తమ కుటుంబాలు ఆర్థికంగా అభివృద్ధి చెందేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ట్రెయినీ కలెక్టర్ మనోజ్, పీడీడీఆర్‌డీఓ జ్యోతి, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, అదనపు డీఆర్‌డీఓలు, డీపీఎంలు, ఎస్‌హెచ్‌జి గ్రూప్ సభ్యులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి

నవతెలంగాణ-సదాశివపేట



మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని డిప్యూటీ లేబర్ ఆఫీసర్ నీరజ అన్నారు. భారత్ ఖేత్ మజ్దూర్ యూనియన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆమె హాజరై మాట్లాడుతూ.. ఒకప్పుడు మహిళలు వంటింటికే పరిమితమయ్యే వారని..వారికి ఎలాంటి హక్కులు ఉండేవి కావన్నారు. సమాజంలో చిన్నచూపు ఉండేదని.. ఓటు హక్కు ఉండేది కాదన్నారు. ఆ నేపథ్యంలో అంతర్జాతీయ స్థాయిలో మహిళలు అన్ని రంగాల్లో వివక్షకు గురవుతున్నారని భావించి..మహిళలంతా ఏకమై తమ హక్కుల కోసం పెద్ద ఎత్తున పోరాటం జరిపారన్నారు. వారి పోరాట ఫలితంగానే నేడు అన్ని రంగాల్లో పురుషులకు పోటీగా మహిళలే పనిచేస్తున్నారన్నారు. మహిళలు రాబోవు కాలంలో మరింత చైతన్యవంతమై మహిళా రిజర్వేషన్లు సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పట్టణ కార్యదర్శి వినోద, శ్రామిక మహిళ కార్యదర్శి అనసూయ యాదవ్, బికేఎంయు మహిళా విభాగం అధ్యక్షురాలు బుజ్జమ్మ, రజిని, పూలమ్మ, యాదమ్మ, తస్లీమ్, బిపాషా, రహిమని, శంకరమ్మ, సత్యమ్మ, విజయలక్ష్మి, పుష్ప తదితరులు పాల్గొన్నారు.

సేంద్రియ వ్యవసాయంతో అధిక ఉత్పత్తులు

- కేవీకే డీడీఎస్ శాస్త్రవేత్త వరప్రసాద్
- గ్రామీణ యువతకు శిక్షణా కార్యక్రమం

నవతెలంగాణ-జహీరాబాద్



సేంద్రీయ వ్యవసాయంతోనే అధిక ఉత్పత్తులు సాధ్యమని కేవీకే డీడీఎస్ శాస్త్రవేత్త వరప్రసాద్ అన్నారు. డీడీఎస్ కృషి విజ్ఞాన కేంద్రంలో సేంద్రియ వ్యవసాయ పద్ధతులపై గ్రామీణ యువతకు 4 రోజులు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గురువారం రోజున డాక్టర్ సి.వరప్రసాద్ మాట్లాడుతూ.. వ్యవసాయంలో రసాయన ఎరువులు, పురుగు మందులు వాడకం తగ్గించాలన్నారు. సేంద్రియ పద్ధతిలో పండించిన పంటలను మాత్రమే తినాలన్నారు. ఈ మేరకు సేంద్రీయ వ్యవసాయంపై కృషి విజ్ఞాన కేంద్రంలో ఉన్న వనరులను ఉపయోగించుకొని అవగాహన పొందాలన్నారు. తేనెటీగల పెంపకం, వర్మీ కంపోస్టు, శాస్త్రీయ పద్ధతిలో నారు పెంపకం మరియు శాస్త్రీయ పద్ధతిలో మేకల పెంపకం ఇలా ఏదో ఒక విభాగంలో నైపుణ్యం పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా మట్టి పరీక్ష చేసే పద్ధతులు, మట్టి రకాలు, మట్టి పరీక్ష ఉపయోగాలు, సేంద్రియ ఎరువులు, జీవన ఎరువులు, వర్మీకంపోస్టు, శాస్త్రీయ పద్ధతిలో పడి పశువుల పెంపకం, సేంద్రియ పద్ధతిలో పురుగులు తెగుళ్ల నివారణ, తేనెటీగల పెంపకం, సేంద్రియ పద్ధతిలో నారు పెంపకం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎస్.స్నేహాలత, జి.శైలజ, వి.రమేష్, ఎం. హేమలత, డాక్టర్ పి. సాయి ప్రియాంక, డాక్టర్ కైలాష్ మద్నే, సిద్దులు లెక్చరర్ గవర్నమెంట్ డిగ్రీ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

కనీస వేతనం రూ.26,000గా నిర్ణయించాలి







నవతెలంగాణ-సంగారెడ్డి

రాష్ట్ర ప్రభుత్వం 73 షెడ్యూల్ ఎంప్లాయిమెంట్స్‌లో కనీస వేతనాలు డ్రాఫ్ట్ జీవోలను సవరించి పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతనం రూ.26,000 ఇవ్వాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు బి.మల్లేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మార్చి ఒకటి నుంచి ఏడు వరకు రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న క్యాంపెయిన్‌లో భాగంగా గురువారం సంగారెడ్డిలోని పాత బస్టాండ్ అంబేద్కర్ విగ్రహం వద్ద సంగారెడ్డి క్లస్టర్ కమిటీ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా మల్లేష్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో కోటి 20 లక్షల మంది, జిల్లాలో 5 లక్షల మంది కార్మికులు కష్టపడి పని చేస్తున్నా.. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతనం అమలు కావడం లేదన్నారు. గత ప్రభుత్వం 10 ఏండ్లు కార్మికులను పట్టించుకోలేదని.. తాము అధికారంలోకి వస్తే కార్మికుల సౌకర్యాలు మెరుగుపరుస్తామని కాంగ్రెస్ నాయకులు చెప్పారన్నారు. అధికారంలోకి వచ్చి ఏడాది దాటిన ఇప్పటికీ ఇచ్చిన హామీలు అమలు అమలు చేయలేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే కనీస వేతనం రూ.26,000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. కనీస వేతనం 26,000 ఇవ్వాలని, 73 షెడ్యూల్ ఎంప్లాయిమెంట్స్ డ్రాఫ్ట్ కనీస వేతన జీవులను సవరించాలని నేడు(శుక్రవారం) కలెక్టర్ ఆఫీస్ వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి.సాయిలు నాయకులు ప్రసన్నా రావు, సురేష్, దేవరాజ్, విట్టల్, ప్రవీణ్, శివ కుమార్, రాజేష్, వెంకటేష్, కార్మికులు పాల్గొన్నారు.

సదాశివపేట : స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట సీఐటీయూ ఆధ్వర్యంలో నిరసన తెలిపి.. తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ.. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతనాలు పెంచాలన్నారు. వేతనాలు పెంచాల్సిన తరుణంలో ప్రభుత్వం జీవోల సవరణ పేరుతో తగ్గించి తన వర్గ నైజాం చాటుకున్నదని దుయ్యబట్టారు. వేతనాలు పెరిగే వరకు రాబోయే కాలంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు మల్లేశం, మోహన్, సిహెచ్ మనీష్, లక్ష్మీ, మొగులమ్మ,రుక్కమ్మ తదితరులు పాల్గొన్నారు.

జోగిపేట : జోగిపేట పట్టణంలో చేపట్టిన నిరసనలో సీఐటీయూ ఆందోల్ డివిజన్ కార్యదర్శి డి.విద్యాసాగర్ మాట్లాడుతూ.. కార్యక్రమం చేపట్టారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా తక్షణమే కనీస వేతన జీవోలు సవరించి కనీస వేతనం అమలు చేసి కార్మికులను ఆదుకోవాలన్నారు. లేనిచో రాబోయే రోజుల్లో పోరాటాలకు సిద్ధం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు ప్రభాకర్, మల్లేశం, హరి, శ్రావణ్, పోచయ్య తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి పనుల్లో కూలీల సంఖ్యను పెంచండి

నవతెలంగాణ-న్యాల్‌కల్



న్యాల్‌కల్ మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో పంచాయతీ సెక్రటరీలు, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లకు ఎంపీడీవో ఏపీఓ రంగారావు గురువారం సమీక్షా సమావేశం నిర్వహించారు. వేసవి కాలంలో గ్రామాల్లో తాగు నీటి సమస్య రాకుండా చూడాలని కార్యదర్శులకు సూచించారు. ఉపాధి పనులు కూలీల సంఖ్య, ఇంటి పన్నుల వసూలు, ఇందిరమ్మ ఇండ నిర్మాణం ఇందిరమ్మ కమిటీ ఆధ్వర్యంలో చేపట్టేలా చూడాలని.. గ్రామాల్లో జరుగుతున్న పలు పనులపై సమావేశంలో తెలియజేశారు. అన్ని గ్రామాల్లో ఉపాధి పనులు ప్రారంభించాలని.. కూలీలకు సౌకర్యాలు కల్పించేలా చూడాలని పంచాయతీ సెక్రెటరీలకు ఫీల్డ్ అసిస్టెంట్లకు సూచించారు.



రెండు గ్రామాల మధ్య నీటి పంచాయితీ

నవతెలంగాణ-జోగిపేట

అందోల్ మండల పరిధిలోని అల్మాయిపేట, సంగుపేట గ్రామాల రైతుల సాగునీటి పంచాయితీని రెవెన్యూ, పోలీస్ అధికారుల సమక్షంలో గురువారం పరిష్కరించారు. అల్మాయిపేట గ్రామానికి సింగూరు కాలువల ద్వారా సాగునీరు రాకుండా ఎగువ గ్రామమైన సంగుపేట రైతులు నీటి ప్రవాహం వద్ద అడ్డుకట్ట వేస్తున్నారు. దాంతో ఇరు గ్రామాల ప్రజలు మధ్య వివాదం మొదలైంది. దాంతో రైతులు పోలీస్ స్టేషన్ వరకు వెళ్లారు. జోగిపేట ఉప తహసీల్దార్ మధుకర్ రెడ్డి, జోగిపేట ఎస్సై పాండులు.. నీటికి అడ్డుగా వేసిన స్థలం వద్దకు చేరుకొని ఇరు గ్రామాల రైతులకు సర్ది చెప్పారు. ఇరిగేషన్ వర్క్ఇన్‌స్పెక్టర్ నాగరాజు, సిబ్బందికి పైపులను వేసి కిందిగ్రామాలకు నీళ్లువెళ్లేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

నవతెలంగాణ
మన తెలుగు దినపత్రిక
మెదక్
శుక్రవారం | 07 మార్చి 2025 | www.navatelangana.com

పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి

- విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి మండల స్పెషల్ ఆఫీసర్ నర్సింలు



నవతెలంగాణ-మనోహరాబాద్

విద్యార్థులకు ఆరోగ్యపరంగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మండల స్పెషల్ ఆఫీసర్ పి ఆర్ ఈ ఈ నర్సింలు సూచించారు. గురువారం మండలంలోని కూచారం గ్రామ పంచాయతీలో గల కస్తూర్బా బాలికల పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజనం వంటకాలను పరీక్షించి విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. అనంతరం తరగతి గదిలోకి వెళ్లి విద్యార్థులను బోధనపై పలు ప్రశ్నలు అడిగి తెలుసుకున్నారు. అలాగే స్టోర్ రూంలో ఉన్న వంట బియ్యం, వంట సామగ్రిని మరియు పరిసరాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కృష్ణమూర్తి, ఎంపీ ఓ లక్ష్మీ నర్సింలు, పాఠశాల ప్రిన్సిపల్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో దంతవైద్య శిబిరం

నవతెలంగాణ-సిద్ధిపేట



తెలంగాణ రాష్ట్ర దంత వైద్యుల సంఘం, స్ఫూర్తి లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు 15 మంది దంత వైద్యులు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర దంత వైద్య సంఘం అధ్యక్షులు డాక్టర్ డి ఎస్ స్వామి, డాక్టర్ బాల సునీల్ కుమార్, ప్రిన్సిపల్ డాక్టర్ సునీత, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ అయోధ్య రెడ్డి, డాక్టర్ రాజు, డాక్టర్ రజనీకాంత్, స్ఫూర్తి లైన్స్ క్లబ్ అధ్యక్షులు హరిబాబు, మాజీ గవర్నర్ డాక్టర్ మామిడాల శ్రీనివాస్, జోన్ చైర్మన్ సత్యానందం తదితరులు పాల్గొన్నారు.

పల్లెల్లో మద్యం.. మందుబాబుల ఆగడాలు

- మందు ఇవ్వకపోవడంతో వ్యక్తిపై దాడి



నవతెలంగాణ-హవేలీ ఘనపూర్

పచ్చని పల్లెల్లో మద్యం మందుబాబుల ఆగడాలు రోజు రోజుకు మితిమీరి పోతున్నాయి.ప్రతి గ్రామంలో రెండు, మూడు చొప్పున బెల్ట్ షాపులు నిర్వహిస్తున్న ఎక్సైజ్ అధికారులు మామూళ్ల మత్తులో పట్టించుకోవడం లేదనే ఆరోపణలున్నాయి. మద్యం ఇవ్వకపోవడంతో వ్యక్తిపై దాడి చేసిన సంఘటన మండలంలోని సర్దనలో గురువారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. హవేలిఘనపూర్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని సర్దన గ్రామానికి చెందిన బంగారయ్య కిరాణ దుకాణం నిర్వహిస్తున్నాడు. సర్దన గ్రామానికి చెందిన కుర్మ బీరయ్య అర్ధరాత్రి బంగారయ్య ఇంటికి వెళ్ళి తలుపులు కొట్టగా చీకటిలో ఎవరు కనిపోయించక పోవడంతో తలుపులు వేసికొని ఇంట్లోకి వెళ్లగా బీరయ్య కనిపించాడు. అర్ధరాత్రి తమ ఇంటికి ఎందుకు వచ్చవని బీరయ్యను అడిగితే మందు కావాలన్నాడు. తన వద్ద మందు లేదని అనడంతో మందు ఇవ్వక పోవడంతో బీరయ్య వినకుండా బంగారయ్యపై సీసా ముక్కతో మెడ భాగంలో దాడి చేయగా బంగారయ్యకు తీవ్ర గాయాలయ్యాయి. తీవ్ర గాయమైన బంగారయ్యను మెదక్ ఆసుపత్రికి తరలించారు. బంగారయ్య కుమార్తె ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సత్యనారాయణ తెలిపారు.

వేసవిలో నిరంతర విద్యుత్ సరఫరాకు చర్యలు తీసుకోవాలి

- అధికారులను ఆదేశించిన కలెక్టర్







నవతెలంగాణ-పాపన్నపేట

వేసవిలో నిరంతరం విద్యుత్ సరఫరా జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులను కలెక్టర్ రాహుల్ రాజ్ ఆదేశించారు. మండలంలోని మిన్పూర్ సబ్ స్టేషన్‌ను క్షేత్రస్థాయిలో గురువారం ఆయన ఎస్.ఈ. శంకర్, అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మెదక్ జిల్లాలో నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయడంలో విద్యుత్ శాఖ తీసుకుంటున్న చర్యలు హర్షనీయమన్నారు. జిల్లాలో రానున్న వేసవిలో డిమాండ్‌కు అనుగుణంగా ఎలాంటి అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేయాలని అధికారులకు ఆదేశించారు. విద్యుత్ ఉత్పత్తి చేయడంతో పాటు సరఫరా వ్యవస్థను మెరుగుపరచడంలో విద్యుత్ సంస్థలు ఎంతో ప్రగతిని సాధి స్తున్నాయని కితాబునిచ్చారు. మిన్పూర్ 220/132 కెవి సబ్ స్టేషన్ ద్వారా జిల్లాలో 33/11 కె వి, 18 సబ్ స్టేషన్లకు నిరంత రాయంగా సరఫరా చేయడం జరుగు తుందన్నారు. జిల్లాలో ఎలాంటి ఓవర్ లోడ్ లేకుం డా నాణ్యమైన విద్యుత్ సరఫరాకు చర్యలు చేప ట్టాలని సూచించారు. విద్యు త్ బ్రేకర్లను పరిశీలించారు. సంబంధిత రికార్డులను, విద్యుత్ యూనిట్ల వాడకాన్ని చూశారు. వ్యవ సాయ రైతుల అభిప్రాయాల గురించి అడిగి తెలు సుకున్నారు. లో వోల్టేజీ సమస్య లేకుండా గ్రామాల్లో విద్యుత్ సరఫరా సక్రమంగా ఉండేలా చూడాలన్నారు. గ్రామాల్లో పర్యటించి విద్యుత్ సరఫరాపై స్వయంగా ప్రజలను అడిగి, సానుకూల స్పందనతో కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యుత్‌శాఖ అధికారులు, సిబ్బంది విధుల్లో అలసత్వం వహించకూడదని హెచ్చరించారు. విద్యుత్ సంబంధించిన ఫిర్యాదులు వస్తే తక్షణమే పరిష్కరించాలన్నారు. వినియో గదారులకు నాణ్యమైన విద్యుత్‌ను అందించాల న్నారు. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలో ఎక్కడ విద్యుత్ అంత రాయం ఏర్పడినా వెంటనే 1912 కు టోల్ ఫ్రీ నెంబ ర్‌కు విద్యుత్ వినియో గదారులు ఫోన్ చేసే విధంగా ప్రజల ను చైతన్యపర్చాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ డీఈ బాషా, సబ్ డివిజనల్ ఏ.ఈ శ్రీనివాస్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

వీధి కుక్కల దాడిలో విద్యార్థికి తీవ్ర గాయాలు

నవతెలంగాణ-కౌడిపల్లి





వీధి కుక్కల దాడిలో విద్యార్థికి తీవ్ర గాయాలైన సంఘటన మండల పరిధిలో చోటు చేసుకుంది. గురువారం మండల పరిధిలోని భుజరంపేట గ్రామానికి చెందిన జస్వంత్ అదే గ్రామంలోని ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్నాడు. పాఠశాల నుంచి వచ్చిన జస్వంత్ గ్రామంలోని కాలనీలో తన సైకిల్‌పై ఇంటికి వెళ్లే సమయంలో గ్రామంలోని వీధి కుక్కలు దాడి చేయడంతో విద్యార్థి కాలుకు తీవ్ర గాయాలయ్యాయి. గాయాలైన విద్యార్థిని కుటుంబ సభ్యులు కౌడిపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువచ్చారు. ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన చికిత్స కోసం జస్వంత్‌ను మెదక్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ సందర్భంగా జస్వంత్ మాట్లాడుతూ గ్రామ మాజీ సర్పంచ్, మాజీ ఎంపిటిసి, ఇతర నాయకులు చొరవ తీసుకొని గ్రామంలో ఉన్న వీధి కుక్కలను నివారించి, విద్యార్థులను రక్షించాలని వేడుకున్నారు.

చాకలి ఐలమ్మ విగ్రహా ఆవిష్కరణ



నవతెలంగాణ-నిజాంపేట

మండలపరిధిలోని చల్మేడ గ్రామంలో గురువారం రజకుల సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చాకలి ఐలమ్మ విగ్రహాన్ని గ్రామ మాజీ సర్పంచ్ నరసింహ రెడ్డి, జిల్లా రజకుల సంఘం అధ్యక్షుడు సంగు స్వామి తో కలసి ఆవిష్క రించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు స్వామి మాట్లా డుతూ రజాకార్ల కాలంలో భూ పెత్తందారులను ఎదురించి భూమి కోసం, భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడిన వీర వనిత చాకలి ఐలమ్మ అని తెలిపారు. దేశ్ ముఖ్ పాలనను ఎదురించి నిలబడి పోరాటం చేసిన ధైర్య శాలి అని కొనియాడారు. భూ పెత్తందారులకు, రజాకార్లకు వ్యతిరేకంగా పోరాటం చేస్తున్న ఐలమ్మ కుటుంబాన్ని ఎన్ని చిత్ర హింసలు పెట్టిన ఎత్తిన జెండా ఏ నాడు దించని వీర వనిత అని కొనియాడారు. గత ప్రభుత్వం ఆమె చరిత్రను గుర్తించి పాఠ్య పుస్తకాలలో చేర్చిందని. ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వమ మహిళ యూనివర్సిటీకి ఐలమ్మ పేరు పెట్టిందని గుర్తు చేశారు. ఐలమ్మ జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకుని, ఆమె ఆశయాలను కొనసాగిస్తామని వారు స్పష్టం చేశారు. రజకుల కుల వృత్తి అయిన బట్టలు ఉతికే సమయంలో ప్రమాదవశాత్తు నీటిలో పడి మరణిస్తే వారికి ప్రభుత్వమ రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ బాల్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ రమేష్, మావూరం రాజు, రజక సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంత వాతావరణంలో ఇంటర్ ద్వితీయ సంవత్సర పరీక్షలు

- పలు సెంటర్‌లను పరిశీలించిన జిల్లా అడిషనల్ కలెక్టర్



నవతెలంగాణ-సిద్ధిపేట

ప్రశాంత వాతావరణంలో ఇంటర్ ద్వితీయ సంవత్సర వార్షిక పరీక్షలు గురువారం ప్రారంభమయ్యాయి. 9452 మంది విద్యార్థులకుగాను 9117 మంది హాజరయ్యారని, 335 మంది గైరాజరయ్యారని, 97శాతం విద్యార్థులు హాజరయ్యారని అధికారులు తెలిపారు. జిల్లా అడిషనల్ కలెక్టర్ అబ్దుల్ హమీద్, గరిమ అగ్రవాల్, జిల్లా ఇంటర్ విద్యాధికారి రవీందర్ రెడ్డిలు జిల్లావ్యాప్తంగా పలు సెంటర్లను పరిశీలించారు. ఉదయం 8 గంటలకు విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు చేరుకోగా, విద్యార్థులను క్షుణ్ణంగా పరిశీలించి కేంద్రాలకు నిర్వాహకులు అనుమతించారు. ఎక్కడ కూడా అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు గట్టి బందోబస్తును ఏర్పాటు చేశారు. జనరల్ విభాగంలో 7181 విద్యార్థులకు గాను 7018 మంది విద్యార్థులు హాజరు కాగా, 163 మంది గైర్హాజరయ్యారు. ఒకేషనల్ విభాగంలో 2271 మందికిగాను 2099 మంది విద్యార్థులు హాజరయ్యారని, 172 మంది గైర్హాజరైనట్లు అధికారులు తెలిపారు. పరీక్షా సెంటర్‌ల వద్ద 144 సెక్షన్‌ను అమలు చేశారు.

ఆటో బోల్తా పలువురికి గాయాలు





నవతెలంగాణ-నిజాంపేట

మెదక్ జిల్లా రామాయంపేట మండల పరిధిలోని కాట్రాల గ్రామానికి చెందిన వారు సిద్దిపేట జిల్లా దుబ్బాకకు పెళ్లిచూపులకని వెళ్లి తిరిగి వస్తుండగా మండల కేంద్రంలోని పెట్రోల్ బంకు వద్ద ఎదురుగా వస్తున్న బైకును తప్పించబోయి అదుపుతప్పి ఆటో బోల్తాపడింది. ఈ ప్రమాదంలో పలువురికి తీవ్ర గాయాలైనట్లు గ్రామస్తులు తెలిపారు. గాయపడిన వారిని 108 అంబులెన్స్‌లో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

నిరుపేదలకు పుస్తెమట్టెల పంపిణీ





నవతెలంగాణ-శివ్వంపేట

మండలంలోని లింగోజీగూడ గ్రామంలో దాసరి నర్సిములు, రేణుక దంపతుల కూతురు శివలక్ష్మీ వివాహానికి బీజేపీ రాష్ట్ర నాయకులు రఘువీరారెడ్డి ఇచ్చిన పుస్తెమట్టెలను బీజేపీ నాయకులు అందజేశారు. ఈ సందర్భంగా బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు పెద్దపులి రవి, గ్రామకమిటీ అధ్యక్షులు బొంది శ్రీనివాస్ గౌడ్‌లు మాట్లాడుతూ ఎంతో మంది పేదింటి ఆడపిల్లల వివాహా లకు రఘువీరారెడ్డి పుస్తెమట్టెలను అందజేశారని తెలిపారు. ఆడపిల్లల తల్లిదండ్రులకు కొంత బాసటగా నిలుస్తున్నారన్నారు. పిల్లుట్ల, లింగోజీగూడ, లింగోజీగూడ తండాలలోనే కాకుండా అడిగిన వారికి కాదనకుండా పుస్తెమట్టెలను అందిస్తున్న దాత రఘువీరారెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధానకార్యదర్శి గుల్లయ్యగారి సుదర్శన్, ఆలయ కమిటీ మాజీ చైర్మన్ బాసంపల్లి శ్రీధర్ గౌడ్, కిషోర్ రెడ్డి, దాసరి బుచ్చిబాలేష్, ఈరన్ రాజు, తదితరులు పాల్గొన్నారు.

పాంబడంలో...

మండలంలోని పాంబండ గ్రామానికి చెందిన చాకలి మల్లయ్య కూతురు మహేశ్వరి వివాహానికి పీఏసీఎస్ చైర్మన్ చింతల వెంకట్రాంరెడ్డి తనవంతు సహకారంగా రూ.5 వేలను అందించారు. గురువారం గ్రామ నాయకులు మైసయ్య యాదవ్, తాటికొండ నర్సింహా గౌడ్, మన్నె లక్ష్మణ్, తూప్రాన్ వీరేష్, అక్కమొల్ల యాదగిరి, పెద్దగొల్ల నారాయణ, అక్కమొల్ల మల్లేశలు ఈ ఆర్థిక సహాయాన్ని గురువారం అందజేశారు.

గుండ్లపల్లిలో ఆర్థిక సహకారం

మండలంలోని గుండ్లపల్లి గ్రామానికి చెందిన ఉప్పునూతల రామగౌడ్ ఇటీవలే మరణించగా బాధిత కుటుంబానికి పీఏసీఎస్ చైర్మన్ వెంకట్రాంరెడ్డి తనవంతు సహాయంగా రూ.5 వేల ఆర్థిక సహాయాన్ని గురువారం గ్రామ నాయకుల ద్వారా అందజేశారు.

నాను తాండాలో..

మండలంలోని బిక్యతండా గ్రామపంచాయతీ పరిధి నానుతండాకు చెందిన తేజావత్ లక్ష్మణ్, లక్ష్మీ దంపతుల కూతురు పూజ వివాహానికి గురువారం జెడ్పీ మాజీ ప్రణాళిక సంఘం సభ్యులు, మాజీ జెడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్త పుస్తెమట్టెలను అందజేశారు. ఈ సందర్భంగా మహేష్ గుప్త మాట్లాడుతూ పేదింటి పెండ్లిలకు తనవంతు సహకారం అందిస్తూనే ఉన్నానన్నారు. గ్రామకమిటీ అధ్యక్షులు తేజావత్ మోహన్ నాయక్ మాట్లాడుతూ దాత పబ్బ మహేష్ గుప్తకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంలు శ్రీనివాస్ గౌడ్, సోము అశోక్, మాజీ ఉపసర్పంచ్ పద్మ వెంకటేష్, వంజరి కొండల్, బాసంపల్లి పోచగౌడ్, ముయ్యడి సింహం, దర్శన్, సాధక్, కిషన్ నాయక్, సురేష్ నాయక్, బాల్ సింగ్, తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం



నవతెలంగాణ-నిజాంపేట

మండల కేంద్రానికి చెందిన భోదనం మల్లేశం గురువారం మృతి చెందాడు. ఈ విషయాన్ని తెలుసుకొన్న కంటారెడ్డి తిరుపతి రెడ్డికి బీఆర్ఎస్ నాయకులు తెలియజేశారు. వెంటనే ఆయన స్పందించి మృతు ని కుటుంబానికి రూ.5000ల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్య క్రమంలో పట్టణ అధ్యక్షులు చలిమేటి నాగరాజు, మండల యూత్ అధ్యక్షులు మావురం రాజు, తాడెం మల్లేశం తదిత రులు పాల్గొన్నారు.

ఛలో ఢిల్లీ కరపత్రాలను విడుదల చేసిన యూఎస్ఎఫ్ఐ

నవతెలంగాణ-సిద్దిపేట

విద్యా కార్పొరేటీకరణను ప్రోత్సహించే నూతన విద్యా విధానానికి వ్యతిరేకంగా చేపట్టిన 27న జరిగే ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ (యుఎస్ఎఫ్ఐ) జిల్లా అధ్యక్షులు గుడికందుల రవి కోరారు. గురువారం పట్టణంలో చలో ఢిల్లీ కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఉమ్మడి జాబితాలో ఉన్న విద్యను కేంద్రీకరణ దిశగా తీసుకువెళుతూ, నూతన విద్యా విధానంలో భాగంగా తీసుకొస్తున్న ప్రతిపాదనలు ప్రాథమిక సూత్రాలను ఉల్లంగించటమేనన్నారు. చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విద్యార్థులను కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యులు సతీష్, జిల్లా నాయకులు కృపాకర్, ఉపేందర్, అభిలాష్, సంజు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కూతురు వివాహంలో పాల్గొన్న నాయకులు



నవతెలంగాణ-తొగుట

ఎమ్మెల్యే కూతురు వివాహంలో మండలంలోని నాయకులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. గురువారం దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి కూతురు వివాహం హైదరాబాదులోని హైటెక్స్ మాదాపూర్‌లో జరిగింది. ఈ వివాహ వేడుకల్లో మండలంలోని బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల మండల అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి, మాజీ వైస్ ఎంపీ పీ బాసిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, మాజీ ఎంపిటిసి వేల్పుల స్వామి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బక్క కనకయ్య, బీఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు సిలివేరి మల్లారెడ్డి, రైతుబంధు మండల కమిటీ కన్వీనర్ భోదనం కనకయ్య, వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సిద్దిపేటలోనే పిఎఫ్ ఆఫీసు

- ఎంపీ రఘునందన్ రావు

నవతెలంగాణ-సిద్దిపేట

సిద్దిపేట పి.ఎఫ్ ఆఫీస్‌ను తరలించొద్దని కేంద్ర మంత్రి మన్సుఖ్ మాండవియాని కోరినట్లు మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు తెలిపారు. తాను చేసిన వినతికి సానుకూలంగా స్పందించి, వెంటనే సిద్దిపేట పిఎఫ్ ఆఫీస్‌ని తరలించొద్దని పిఎఫ్ కమీషనర్ రమేష్ కృష్ణ మూర్తికి ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు.



ఎమ్మెల్సీల విజయం పట్ల బీజేపీ సంబురాలు













నవతెలంగాణ-తొగుట

పట్టభద్రులు, మేధావుల చూపు బీజేపీ వైపే ఉందని మరోసారి నిరూపించడం జరిగిందని మండల అధ్యక్షులు చిక్కుడు చంద్రం ముదిరాజ్ అన్నారు. రెండు రోజుల క్రితం వెలువడిన టీచర్స్, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాల్లో బీజేపీ ఘనవిజయం సాధించిన సందర్భంగా మండల కేంద్రంలో బీజేపీ శ్రేణులు గురువారం టపాసులు కాల్చి, స్వీట్స్ స్వీట్లు పంపిణీ చేశారు. టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఘనవిజయం సాధించినందుకు మల్కపురం కొమురయ్య, చిన్నమైల్ అంజిరెడ్డిలకు మండల నాయకులు హార్దిక శు భాకాంక్షలు తెలిపారు. పట్టభద్రులు, మేధావుల చూపు బిజెపి వైపే ఉందని మరోసారి నిరూపించ డం జరిగిందన్నారు. అధికార కాంగ్రెస్ పార్టీ ఓటర్లను ఎన్ని ప్రలోభాలు గురిచేసిన పట్టభద్రులు డబ్బులకు, మద్యానికి లొంగకుండా ధర్మం వైపే నిలబడ్డారని అభిప్రాయం వ్యక్తం చేశారు. దాదాపుగా రాబోయే స్థానిక ఎన్నికల్లో బీజేపీ పూర్తి స్థాయిలో విజయం సాధిస్తుందన్న విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు ఐలిగొండ చంద్రశేఖర్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి నరసింహారెడ్డి, దళిత మోర్చా అధ్యక్షుడు ఆంజనేయులు, సోషల్ మీడి యా కన్వీనర్ ఆత్మకూరు శ్రీకాంత్, బూతు అధ్య క్షులు మాధవ రెడ్డిగారి సుభాష్ రెడ్డి, మరుపల్లి నాగరాజుగౌడ్, సింధు మహేష్ సీనియర్ నాయకులు మాదారం ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-నిజాంపేట్

ఎమ్మెల్సీ పట్టభద్రుల ఎమ్మెల్సీలలో బీజేపీ అభ్యర్థులు గెలిచిన సందర్భంగా మండల కేంద్రంలో టపాకాయలు కాలుస్తూ బీజేపీ నాయకులు సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మోడీ ప్రభుత్వాన్ని చూసి నాయకులకు ఓట్లు వేసి గెలిపించారన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు చంద్రశేఖర్, జిల్లా జనరల్ సెక్రటరి శ్రీనివాస్, స్టేట్ కౌన్సిల్ మెంబెర్ రాగి రాములు, జిల్లా వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర నాయకులు సిద్దరాములు, మండలం జనరల్ సెక్రటరీ నరేష్ మహంకాళి, జిల్లా బీజేవైఎం ఉపాధ్యక్షులు ప్రశాంత్ గౌడ్, ఓబిసి స్టేట్ మెంబెర్ శేఖర్, ఎస్టి మోర్చా అధ్యక్షులు కిషన్ నాయక్, బూత్ అధ్యక్షులు జాల పోచయ్య, సుధాకర్, కుమార్, బాబు, రమేష్, రాజు, అజయ్, చంద్రశేఖర్, గడీల ప్రవీణ్, నరేష్, పోల్ శ్రీనివాస్, రాజు, అవినాష్, నవీన్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-శివ్వంపేట

ఇటీవలే తాజాగా జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలలో బీజేపీ విజయం సాధించడం పట్ల మండల పార్టీ అధ్యక్షులు పెద్దపులి రవి ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు గురువారం నర్సాపూర్, తూప్రాన్ ప్రధాన రహదారిపై పటాకులు కాల్చి సంబరాలు నిర్వహించారు. ప్రధాని మోడీ, బీజేపీ జిందాబాద్ అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు రవి మాట్లాడుతూ కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం చేపడుతున్న ప్రజా సంక్షేమ పథకాలు యువతను, గ్రామీణ ప్రజానీకాన్ని ఆకట్టుకుంటున్నాయన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పడిన రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై ప్రజలలో పూర్తిగా వ్యతిరేకత ఏర్పడం వల్లనే పట్టభద్రులు, మేధావులు, ఉపాధ్యాయ సంఘాలు కమలం పార్టీకి మద్దతు తెలిపాయన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు కాశ ఆంజనేయులు, గోప్య నాయక్, మండల పార్టీ ఉపాధ్యక్షులు నారాయణగారి వినోద్ కుమార్, ప్రధానకార్యదర్శి అశోక్ సాదుల, గుల్లయ్యగారి సుదర్శన్, ఆలయ కమిటీ మాజీ చైర్మన్ బాసంపల్లి శ్రీధర్ గౌడ్, దుబ్బ శేఖర్,పిల్లి రవి, తలారి అశోక్, కౌన్సిల్ మెంబర్ కొండల్ రావు, బీజేవైఎం మండల అధ్యక్షులు బల్కంపేట భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-వెల్దుర్తి

బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి, టీచర్స్ ఎమ్మెల్సీ మల్కా కొమురయ్య విజయం పట్ల బీజేపీ మండల అధ్యక్షుడు పాపన్న గారి వేణుగోపాల్ ఆధ్వర్యంలో మాసాయిపేట్ మండలంలో సంబురాలు చేసుకున్నారు. ఓటర్లకు అభినందనలు తెలియజేస్తూ మిఠాయిలు పంచుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. బిజెపి బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థులకు ఓట్లేసి గెలిపించినందుకు కృతజ్ఞత భావంగా అందరికి ఆమోదయోగ్యంగా పనులు జరుగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు నాగేందర్ రెడ్డి మండల ప్రధాన కార్యదర్శి సాయికిరణ్ బూత్ కమిటీ అధ్యక్షులు రాములు, రవి కిరణ్ గౌడ్ ఎస్ సి సెల్ అధ్యక్షుడు బాబు స్వామి బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-మనోహరాబాద్

గత నెల 27 న జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికలలో బీజేపీ ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా మల్కా కొమురయ్య , పట్టభద్రుల ఎమ్మెల్సీగా అంజి రెడ్డిలు గెలుపొందడంతో గురువారం మండల కేంద్రంలో సంబురాలు చేసుకున్నారు. మండల అధ్యక్షుడు బక్క వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో విజయోత్సవ సంబరాలను ఘనంగా నిర్వహించారు. టపాకాయలు కాలుస్తూ స్వీట్లు పంచిపెట్టారు ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ వరగంతం సాయిబాబా, ఓబిసి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లక్ష్మణ్ సింగ్ ఠాకూర్, జిల్లా కౌన్సిల్ సభ్యులు నరేందర్ చారి, సంద ఐలయ్య యాదవ్, జిల్లా నాయకులు పాగాల అజయ్ కుమార్, కొల్తూరి నరేష్ గౌడ్, కుమ్మరి నాగరాజు, తలారి రమేష్ ముదిరాజ్, మండల నాయకులు కొత్తూరు మల్లేష్ ముదిరాజ్,సాయి కిరణ్ గౌడ్, నారం రాజు, మామిళ్ళ ప్రణయ్, ఎర్ర కృష్ణ, మింగేడి కిరణ్, ఏమ నాగరాజు, కర్రె కనకరాజు, నాగేందర్ ముదిరాజ్, చల్ల నరేందర్. తదితరులు పాల్గొన్నారు

నవతెలంగాణ-కొండపాక

పట్ట భద్రుల ఎమ్మెల్సీగా చిన్నమైల్ అంజిరెడ్డి ఘన విజయం సాధించిన సందర్భంగా బీజేపీ ఆధ్వర్యంలో గురువారం సంబరాలు చేసుకున్నారు. కొండపాక మండలం వెనుకట్ల క్రాస్ రోడ్ వద్ద టపాకాయలు కాల్చి మిఠాయిలు పంచారు. ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షుడు నీల సత్యం మాట్లాడుతూ రానున్న రోజుల్లో బిజెపి రాష్ట్రంలో అధికారం రావడం ఖాయమన్నారు. కార్యక్రమంలో జిల్లా ఎస్సీ మోర్చా కార్యదర్శి బర్రె కిషన్, మండల ప్రధాన కార్యదర్శి నల్ల మల్లేశం, మండల కిసాన్ మోర్చా అధ్యక్షులు తుప్పుడు స్వామి, యువ మోర్చా అధ్యక్షులు తాళ్లపల్లి ప్రవీణ్ గౌడ్, అభిలాష్ రెడ్డి ,జయరాములు, మంతూరి రాజు, బిక్షపతి,నారాయణరెడ్డి, కిషన్ రావు, రమేష్ పాల్గొన్నారు.

పయనీర్ సీడ్ మొక్కజొన్న ఎకరానికి 46 క్వింటాళ్ల దిగుబడి

- సేల్స్ మేనేజర్ అశోక్ రెడ్డి



నవతెలంగాణ-సిద్దిపేటరూరల్

పయనీర్ సీడ్ మొక్కజొన్న ఎకరానికి 46 క్వింటాళ్ల దిగుబడి వస్తుందని సేల్స్ మేనేజర్ అశోక్ రెడ్డి అన్నారు. మండల పరిధిలో వెంకటాపూర్ గ్రామానికి చెందిన గణగోని రాజు పొలంలో కోర్టేవా అగ్రి సైన్స్ పయనీర్ సీడ్స్ కంపెనీ ఆధ్వర్యంలో పి 3567 కొత్త రకం మొక్కజొన్న పంట వేశారు. అధిక దిగుబడి వస్తున్నందున రైతు అవగాహన, పంట కోతకాల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అశోక్ రెడ్డి మాట్లాడుతూ మొక్కజొన్న పంటలకు సంబంధించిన యాజమాన్య సూచనలు, మెలుకువలు, సస్యరక్షణ చర్యలు తెలియచేశారు. పయనీర్ సీడ్ విత్తనాలు బరువుతోపాటు నాణ్యత అధిక మొత్తంలో ఉంటుందన్నారు. వాతావరణం అనుకూలంగా పరిస్థితులను తట్టుకునే సామర్థ్యం ఎక్కువ కలిగి ఉంటుందన్నారు. రైతులు దిగుబడి ఇచ్చే పయనీర్ పి 3567 మొక్కజొన్న విత్తనాలు వేసి అధిక ఆదాయం పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పయనీర్ కంపెనీ ఎండిఆర్ మద్దూరి నరేష్, వివిధ ఫర్టిలైజర్ షాప్ యజమానులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్‌లో దోమల నియంత్రణ చర్యలు



నవతెలంగాణ-దుబ్బాక

"మోరీలు తీస్తలేరు.. ఫాగింగ్ చేస్తలేరు" అని ఈ నెల 2న ప్రచురితమైన నవతెలంగాణ కథనానికి మున్సిపల్ అధికారులు స్పందించారు. కమిషనర్ ఎం.శ్రీనివాస్ రెడ్డి ఆదేశాలతో మేనేజర్ శ్రీనివాస్, ఏఈ శ్రీకాంత్, సీనియర్ అకౌంటెంట్ అనిల్ రెడ్డిలు కలిసి దోమల నియంత్రణ చర్యలు చేపట్టారు. అందులో భాగంగా బుధవారం దుబ్బాక పట్టణ కేంద్రంలోని పలు వార్డుల్లో ఫాగింగ్ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, మున్సిపల్ పరిధిలో ఎలాంటి సమస్యలన్నా లిఖితపూర్వకంగా, ఫోన్ ద్వారా తమ దృష్టికి తెస్తే వెంటనే పరిష్కరిస్తామన్నారు. ప్రజల సమస్యలను వెలికితీస్తూ వాటిని పరిష్కరించేలా కృషి చేస్తున్న నవ తెలంగాణ దినపత్రికకు పట్టణ వాసులు కృతజ్ఞతలు తెలియజేశారు.

మహిళల మార్పుతోనే సంపూర్ణ అభివృద్ధి



- మహిళలు ఇంకా మారాలి
- సిఐటీయూ మర్కుక్ మండలాధ్యక్షురాలు సి.హెచ్ భాగ్యలక్ష్మీ

నవతెలంగాణ-మర్కుక్

మహిళలను ఆకాశంలో సగం అవనిలో సగం అంటారు. అటువంటి మహిళా లోకం శక్తికి ప్రతీకగా నిర్వహించే పండుగ, మహిళలంతా సంతోషంగా నిర్వహించుకునే వేడుక, మహిళా సాధికారత దిశగా నడిపించటం కోసం నిర్వహించే సంబరమే అంతర్జాతీయ మహిళా దినోత్సవం. ఈ సందర్భంగా సిఐటీయూ మర్కుక్ మండలాధ్యక్షురాలు సి.హెచ్ భాగ్యలక్ష్మీ మాట్లాడుతూ మహిళల మార్పుతోనే సంపూర్ణ అభివృద్ధి సాధ్యపడుతుందని తెలిపారు. మహిళల అభ్యున్నతి గురించి పలు విషయాలను వెల్లడించారు.

మార్చి 8 వస్తే మహిళలకు పండుగే... ఎందుకంటే మహిళా దినోత్సవ సంబరం వారి ముంగిట పలుకరిస్తుంది. కుటుంబ, ఆర్థిక భారాలను సైతం నేడు స్త్రీ శక్తి లాగుతోంది. ఉన్నత శిఖరాలను చేరుకుని పురుష శక్తికీ తామేమీ తీసిపోమని చాటిచెపుతోంది. మేము ఇంటికే పరిమితం కాదంటూ పురుషులకు ధీటుగా విజయాలు సాధిస్తున్నారు.

పూర్వకాలంలో స్త్రీలు వంటగదికే పరిమితమయ్యేవారు, బాల్య వివాహాలు, సతీ సహగమనం వంటి ఆచారాలతో మహిళలు ఎన్నో ఇబ్బందులు పడ్డారు. మహాత్మా జ్యోతి రావు పూలే, రాజారామ్మోన్ రాయ్, అంబేద్కర్ మొదలగు మహానుభావులు స్త్రీ అభ్యున్నతికి పాటుపడ్డారు. ఆ మహానుభావుల స్ఫూర్తితో మహిళలు చైతన్య వంతులుగా మారి పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో వారి ప్రతిభను నిరూపించుకుంటున్నారు.

స్త్రీపురుష సమానత్వం, మహిళా సాధికారికత గురించి మనలో జాగృకత కలిగేందుకు ఇలాంటి కార్యక్రమాలు తోడ్పడతాయి. నిజానికి ప్రతి రోజూ మనం సమాజంలో స్త్రీల పట్ల వివక్షతను విడనాడి, మహిళా చైతన్యం కోసం, పురుషులతో సమానంగా స్త్రీకి అవకాశాలు కల్పించడం కోసం చర్యలు తీసుకున్నప్పుడే మహిళా దినానికి సార్థకత లభిస్తుంది. మహిళా అభ్యున్నతి, సాధికారికతలను సాధించాలంటే పురుషుల ఆలోచనా విధానంలో పూర్తిగా మార్పులు రావడం తప్పనిసరి. కొన్ని సందర్భాలలో పురుషుల కంటే మహిళలు తక్కువ అన్న దృష్టితో చూడడమనేది మామూలు విషయంగా మారింది. ప్రపంచ జనాభాలో మహిళలు సగ భాగం అన్న విషయాన్ని మనం మరిచిపోతున్నాం.

నాటికి, నేటికి.. స్త్రీల పరిస్థితులు మారాయి. నాలుగు గోడలమధ్య వంటిల్లే స్వర్గంలా భావించే మహిళలు ఇప్పుడు జన జీవన స్రవంతిలో ఒక విశిష్టమైన శక్తిలా కలిసి పోయి అంచెలంచెలుగా ఎదుగుతున్నారు. ఇది అభినందించాల్సిన విషయం. విద్యారంగంలో బాలికలదే అగ్రస్థానం కావడం ఆనందించాల్సిన విషయం. వృత్తి విద్యాకోర్సులు, ఉద్యోగాలలో, రాజకీయాలలో, స్త్రీలకూ ప్రాముఖ్యత, స్త్రీలు సమంగా, నేర్పుగా, అంకిత భావంతో పనిచేస్తారు. రాజకీయాలలో పురుషులతో సమానంగా స్త్రీలు ఉన్నప్పటికీ భర్తల ఆధిపత్యం కొనసాగుతుంది. పురుషుల ఆధిపత్యం తగ్గించి, మహిళలు స్వంతగా నిర్ణయాలు తీసుకునే వీలుగా చట్టాలను తీసుకురావాలని మహిళ సంఘాల సభ్యులు కోరుతున్నారు.

ఓల్డ్ ఏజ్ హోంకు ఆర్థిక సహాయం



నవతెలంగాణ-సిద్దిపేట

అసోషియేషన్ ఆఫ్ అలయన్స క్లబ్ ఇంటర్నేషనల్, సిద్దిపేట జిల్లా స్ఫూర్తి క్లబ్ సభ్యుడు నల్ల బాలరాజ్, మనెమ్మ దంపతుల పెళ్లి రోజు సందర్భంగా ఓల్డ్ ఏజ్ హోంకు రూ.10 వేల ఆర్థిక సహాయం అందించారని గవర్నర్ బాల్ చంద్రం తెలిపారు. అదేవిధ:గా ఒక క్వింటాల్ బియ్యం, బ్రెడ్లు, బిస్కెట్స్ పంపిణీ చేసినట్లు బాల్‌చంద్రం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆత్మ రాములు, వీరేశం పాల్గొన్నారు.

ముఖ్యమంత్రిని కలిసిన గూడూరి శ్రీనివాస్



నవతెలంగాణ-సిద్దిపేట

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని హైదరాబాదులో మర్యాదపూర్వకంగా కలిసినట్లు చేనేత సెల్ రాష్ట్ర చైర్మన్ గూడూరు శ్రీనివాస్ తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా పార్టీకి సేవ చేస్తూ, చేనేతల మధ్య ఐక్యమత్యాన్ని పెంచి, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేశానని సీఎంకు చెప్పినట్లు తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను చేనేత కార్మికులకు అందించి, ఇందిరమ్మ రాజ్యం నిర్మాణానికి తన వంతుగా కృషి చేస్తున్నానని, ఎన్నో ఏళ్లుగా పార్టీని నమ్ముకున్న తనకు కార్పొరేషన్ చైర్మన్ పదవి ఇవ్వాలని సీఎంను కోరినట్లు తెలిపారు. ఆయన సానుకూలంగా స్పందించారని తెలిపారు. చేసిన సేవలను గుర్తుంచుకొని, పార్టీ కోసం కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు పార్టీ అండగా ఉంటుందని, కార్పొరేషన్ చైర్మన్ పదవి ఇవ్వడానికి సహకరిస్తానని సీఎం తెలియజేశారన్నారు.

ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



నవతెలంగాణ-గజ్వేల్

మండలంలోని రంగంపేట ప్రాథమిక పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. గురువారం విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి వారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. ప్రధానోపాధ్యాయులుగా విష్ణువర్ధన్, ఉపాధ్యాయులుగా రోహిత్, అనిషిత్, విశ్వతేజ, సాయి శరణ్య, దీనలు వ్యవహరించారు. తదుపరి ఏర్పాటు చేసిన సమావేశంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్ మాట్లాడుతూ విద్యార్థులందరూ భవిష్యత్తులో సమాజానికి మేలు చేసే విధంగా భావి భారత పౌరులుగా ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు భాస్కర్, శ్రావణి, విద్యార్థులు పాల్గొన్నారు.

వివాహానికి హాజరైన నాయకులు



నవతెలంగాణ-మర్కుక్

మండల పరిధిలోని కాశిరెడ్డిపల్లి గ్రామ మాజీ సర్పంచ్ అప్పాల స్వరూప మల్లేశం కుమారుడు అప్పాల రసజ్ఞ-రాకేష్ వివాహం యాదగిరిగుట్టలోని ఓ ప్రయివేటు పంక్షన్ హాల్‌లో గురువారం జరిగింది. ఈ వివాహానికి బీఆర్ఎస్ మర్కుక్ మండలాధ్యక్షులు మర్కుక్ కరుణాకర్ రెడ్డి, బీఆర్ఎస్ బీసీ సెల్ మర్కుక్ మండలాధ్యక్షులు మ్యాకల కనకయ్య ముదిరాజ్ , నాయకులు పత్తి బాబు యాదవ్, యావగారి సంతోష్ రెడ్డి, కుమార్, సాయిని మహేష్, సాయికుమార్ గౌడ్, తదితరులున్నారు.

డిగ్రీ కళాశాలలో అతిథి అధ్యాపకుల పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం



నవతెలంగాణ-గజ్వేల్

స్థానిక గజ్వేల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అటానమస్)లో 2025 విద్యా సంవత్సరానికిగాను అతిథి అధ్యాపకులుగా బోధన చేసేందుకు ఆసక్తి కలవారు దరఖాస్తు చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపల్ డా. నిఖత్ అంజుమ్ తెలిపారు. కళాశాలలో ఎకనామిక్స్ సబ్జెక్టులో ఒక పోస్టు ఖాళీగా ఉందని తెలియజేశారు. దరఖాస్తు చేసుకునే అభ్యర్థులకు సంబంధిత పీజీ కోర్సులో ఎకనామిక్స్ 55 శాతం మార్కులు ఉండాలన్నారు. ఎస్సీ, ఎస్టీలకు మాత్రం 50% మార్కులు సంబంధించిన సబ్జెక్టులో ఉంటే సరిపో తుందన్నారు. నెట్, స్లెట్, పి.హెచ్.డి .అర్హతలు కలిగిన అభ్యర్థులకి ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు. ఆసక్తిగల అభ్యర్థులు మార్చి 10వ తేదిలోగా కళాశాలలో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు మార్చి 11వ తేదిన జరిగే ఇంటర్వ్యూకు కళాశాలలో హాజరుకావాలని తెలియజేశారు.

త్రిశక్తి దేవాలయానికి విరాళం అందజేసిన కనకయ్య



నవతెలంగాణ-గజ్వేల్ రూరల్

అమ్మ దయ ఉంటే అంతా మంచి జరుగుతుందని ముదిరాజ్ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు మ్యాకల కనకయ్య ముదిరాజ్ అన్నారు. గురువారం ప్రజ్ఞాపూర్‌లో నూతనంగా నిర్మించిన త్రిశక్తి దేవాలయం ప్రతిష్ఠ మహోత్సవంలో పాల్గొన్నారు. త్రిశక్తి దేవాలయం కమిటీ సభ్యులకు రూ. 10,116 విరాళం అందజేశారు. అనంతరం మ్యాకల కనకయ్య ముదిరాజ్ మాట్లాడుతూ అమ్మ దయ ఉంటే అంతా మంచి జరుగుతుందని, త్రిశక్తి దేవాలయం శ్రీ పెద్దమ్మ శ్రీ మహంకాళి,శ్రీ నల్ల పోచమ్మ అమ్మవార్ల దేవాలయం నిర్మించడం అభినందనీయమన్నారు. ఇంత మంచి కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. ముదిరాజ్ సంఘం వారిని ఆలయ నిర్మాణానికి సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మర్కుక్ గ్రామ తాజా మాజీ సర్పంచ్ భాస్కర్,, ఆలయ కమిటీ సభ్యులు, ముదిరాజ్ సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

త్రిశక్తి ఆలయాన్ని దర్శించుకున్నమాజీ ఎమ్మెల్యే



నవతెలంగాణ-గజ్వేల్ రూరల్

ప్రజ్ఞాపూర్ త్రిశక్తి ఆలయాన్ని మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు తుంకుంట నర్సారెడ్డి దర్శించుకున్నారు. గురువారం ప్రజ్ఞాపూర్ నాలుగో వార్డులో ఉన్న ఆలయాన్ని దర్శించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతో ఆహ్లాదకరంగా ఉన్న వాతావరణంలో త్రిశక్తి ఆలయ నిర్మాణం ఆలోచన ఎంతో గొప్పదన్నారు. పెద్దమ్మ, మహంకాళి, నల్ల పోచమ్మ దేవాలయాలు ఒకే చోట నిర్మించడం చాలా తక్కువగా కనిపిస్తాయన్నారు. అంగరంగ వైభవంగా అమ్మవారి పూజలు ఐదు రోజులు నిర్వహిస్తారన్నారు. త్రిశక్తి విగ్రహ దాతలు నాందాస్ గంగమ్మ భర్త వీరయ్య, మనవడు శాంతి వీర్, కుమారులు శరణప్ప, ఇందిరా ప్రభాకర్ అందించడం గొప్ప విషయన్నారు. కాంగ్రెస్ నాయకులు ఊడెం సారిక శ్రీనివాస్ రెడ్డి, నక్క రాములు గౌడ్, జంగం రమేష్ గౌడ్, సత్యం, లక్ష్మణ్, కన్న యాదవ్, రాంబాబు,అశోక్,ఆలయ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

తపాస్ పల్లి డ్యాం నింపి పంట పొలాలకు సాగునీరు ఇవ్వాలి

- బిఆర్ఎస్ పార్టీ నాయకులు ముత్యం నర్సింలు, ఏర్పుల మహేష్



నవతెలంగాణ-కొమురవెల్లి

తపాస్ పల్లి రిజర్వాయర్ నింపి పంట పొలాలకు నీరు విడుదల చేయాలని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ముత్యం నర్సింలు గౌడ్, రాష్ట్ర నాయకులు ఏర్పుల మహేష్ డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఏర్పాటు చేసిన విలేకరు సమావేశం లో వారు మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఈ ప్రాంత రైతులను పట్టించుకోవడంలేదని, ఈ సీజన్లో పంటలు ఎండిపోతాయని తెలిసి కూడా ముందస్తుగా డ్యాంను నింపడంలో విఫలమయ్యారని విమర్శించారు. రిజర్వాయర్‌లో నీటి శాతం తగ్గి, చెరువులు, కుంటలు ఎండిపోయి భూ గర్భ జలాలు అడుగంటి సాగునీరు అందక పొలాలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఆలేరు ఎమ్మెల్యే తన నియోజకవర్గనికి రెండు నెలల క్రితమే డ్యాములో నిల్వ ఉన్న నీటిని తరలించుకుని పోయినా స్థానిక నాయకులు నోరు మెదపక పోవడం విడ్డూరంగా ఉందన్నారు. జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ఇరిగేషన్ అధికారులకు పలుమార్లు విన్నవించినా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు. ఈ ప్రాంత రైతులకు అన్యాయం చేస్తే బీఆర్ఎస్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో మండల బీఆర్ఎస్ నాయకులు, గొల్లపల్లి కిష్టయ్య, కొండ శ్రీధర్, స్వాములపల్లి కనకచారీ, పోతుగంటి బిక్షపతి, మ్యాకల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

"స్వచ్ఛ దుబ్బాక"కు సహకరించాలి

- కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి



నవతెలంగాణ-దుబ్బాక

దుబ్బాకను ఆరోగ్యవంతమైన, పరిశుభ్ర పట్టణంగా తీర్చిదిద్దేందుకు చర్యలు చేపట్టామని.. 'స్వచ్ఛ దుబ్బాక'కు ప్రజలు సహకరించాలని మున్సిపల్ కమిషనర్ మట్ట శ్రీనివాస్ రెడ్డి కోరారు. చెత్తను బహిరంగ ప్రదేశాల్లో వేయకుండా మున్సిపాలిటీకి చెందిన చెత్త సేకరణ వాహనానికే అందించాలన్నారు. గురువారం దుబ్బాక పట్టణ కేంద్రంలోని చత్రపతి శివాజీ విగ్రహ చౌరస్తా నుంచి పోచమ్మ టెంపుల్ వరకు రోడ్డు డివైడర్ల మధ్యలో రాకపోకలకు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలను, మట్టిని, ఇతర మున్సిపల్ సిబ్బందితో కలిసి తొలగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలు తమ ఇంటి, నల్లా పన్నులను చెల్లించి మున్సిపల్ అభివృద్ధికి సహకరించాలన్నారు. మున్సిపల్ పరిధిలోని అనధికార ప్లాట్లను రెగ్యులరైజేషన్ చేసుకోవాలని, ఈ నెలాఖరులోగా ఎల్ఆర్ఎస్ చెల్లిస్తే ఫీజులో 25 శాతం రాయితీ లభిస్తుందన్నారు. ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆయన వెంట ఇన్చార్జి శానిటరీ ఇన్ స్పెక్టర్ దిలీప్, మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.

బాధితులకు అండగా నిలుస్తున్న ఎమ్మెల్యే పల్లా



21నవతెలంగాణ-చేర్యాల

నియోజకవర్గంలో ఎవరైనా అనారోగ్యానికి గురై ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న బాధితులకు జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి అండగా నిలుస్తున్నారని బిఆర్ఎస్ పార్టీ నాయకులు తెలిపారు. ఎమ్మెల్యే సహకారంతో పట్టణ కేంద్రానికి చెందిన మల్లి మల్లిగారి సుధాకర్‌కు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కును గురువారం బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ముస్త్యాల బాల నర్సయ్య, చేర్యాల పట్టణ అధ్యక్షులు ముస్త్యాల నాగేశ్వరరావులు లబ్దిదారునికి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే సొంత ఆసుపత్రి (నీలిమ)లో ఉచితంగా వైద్య సౌకర్యంతోపాటు మందులు ఉచితంగా ఇస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ మంగోలు చంటి, పార్టీ పట్టణ కార్యదర్శి బురగోని తిరుపతి గౌడ్, మైనార్టీ ఇన్చార్జి బిరెడ్డి ఇన్నారెడ్డి,ముస్త్యాల గణేష్ తదితరులు పాల్గొన్నారు.

గృహోపకరణాల తయారిపై అవగాహన



నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో రసాయన శాస్త్ర విభాగాధిపతి కార్యశాల కన్వీనర్ డాక్టర్ జె.ఉమారాణి, కో కన్వీనర్ పి.జ్యోతి ఆధ్వర్యంలో గృహోపకరణాల తయారీలో నైపుణ్యాభివృద్ధి కార్యక్రమం నిర్వహించారు. ఒకరోజు కార్యశాలలో భాగంగా గృహనిర్వహణకు సంబంధించిన వస్తువులను తయారు చేయు విధానం, వాటికి అవసరమైన వస్తువులను వాటిని ఎంత పరిమాణంలో ఉపయోగించాలనే విషయ మై అవగాహన కల్పించారు. ఇందులో భాగంగా ఫినాయిల్, ఫ్లోర్ క్లీనర్ ,లిక్విడ్ సోప్, డిటర్జెంట్, రూమ్ ఫ్రెష్నర్ ,హ్యాండ్ వాష్ వంటి ఉత్పత్తులను ఎలా తయారు చేయాలనే విషయాన్ని పి.జయంతి (సేవా భారత్ సంస్థ ప్రతినిధి) ప్రయోగాత్మకంగా చేసి చూపించారు . కార్యశాల కన్వీనర్ డాక్టర్ జె.ఉమా రాణి విద్యార్థినులు ఈ వర్క్ షాప్ ద్వారా యువ ఎంటర్ ప్రైనర్లుగా ఎదగాలని ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్స్ శ్రీమతి కమలా క్రిస్టియాన, పి శ్రీలత, ఐక్యూఏసి కోఆర్డినేటర్ ఎంఎం లక్ష్మి, అకాడమీ కోఆర్డినేటర్ డాక్టర్ పి.జయరాజు, అధ్యాపక అధ్యాపకేతర బృందం, విద్యార్థినులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

డిగ్రీ కళాశాలలో ఉచిత దంత వైద్య శిబిరం



నవతెలంగాణ-గజ్వేల్

జాతీయ దంతవైద్యుల దినోత్సవం సందర్భంగా స్థానిక గజ్వేల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అటానమస్)లో గురువారం ఉచిత దంత వైద్య శిబిరం నిర్వహించారు. ఇండియన్ డెంటల్ అసోసియేషన్, సిద్దిపేట శ్రీ లక్ష్మి శ్రీనివాస హాస్పిటల్ వారి సహకారంతో కళాశాల హెల్త్ క్లబ్ ఆధ్వర్యంలో ఈ శిబిరాన్ని నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ నిఖత్ అంజుమ్ తెలిపారు. ప్రిన్సిపల్ డాక్టర్ నిఖత్ అంజుమ్ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. దంత వైద్యంపై, దంతాల సంరక్షణపై ప్రజలలో అవగాహన కొరవడిందన్నారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా అవగాహన కల్పించడం ద్వారా ప్రజలకు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. ప్రొఫెషనల్ దంతవైద్యులు డాక్టర్ మీల శ్రీధర్ డాక్టర్ సురవి బృందం కళాశాల విద్యార్థులకు ఉచితంగా దంత పరీక్షలు నిర్వహించి, నోటి పరిశుభ్రత దంతాల సంరక్షణపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో 100 మంది విద్యార్థులు అధ్యాపకులు సద్వినియోగం చేసుకున్నట్లు కళాశాల హెల్త్ క్లబ్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎం.అలివేలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఎస్. గణపతి రావు, అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ కెప్టెన్ ఎం.భవాని, ఇతర అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

ఎమ్మార్సీలకు ఉపాధ్యాయ సంఘాల ఆర్థిక సాయం



నవతెలంగాణ- ములుగు/మర్కుక్

మెదక్ జిల్లా చేగుంట మండలం ఎమ్మార్సీలో పనిచేస్తున్న ఉద్యోగులైన శ్రీనివాస్, రమేష్ నాయక్‌లు రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన ఘటన అందర్నీ కలిసి వేసింది. మర్కుక్ ఇంగ్లీష్ స్కూల్ అసిస్టెంట్ ఉపాధ్యాయులు రమణారావు, ములుగు ఉన్నత పాఠశాల భౌతికశాస్త్ర ఉపాధ్యాయులు అమర్నాథ్ రావు, మర్కుక్ ఇంగ్లీష్ స్కూల్ అసిస్టెంట్ శ్రీనివాసరావు, స్పందించి ములుగు ఎమ్మార్సీలో పనిచేస్తున్న ఎంఐఎస్, టి.వెంకటేశం, మర్కుక్ సిఆర్పి లచ్చి రామ్ నాయక్, రాయపోల్ మండల సి ఆర్ పి యాదగిరిలను సంప్రదించి ఆర్థిక సాయం చేశారు. పిఆర్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి శశిధర్ శర్మ, సిపిఎస్ మల్లికార్జున్, రమణారావు, మండల పిఆర్టియు అధ్యక్షులు శ్రీనివాసరావు, సిద్దిపేట జిల్లాలోని ఉపాధ్యాయులు సమగ్ర శిక్షా ఉద్యోగులందరూ కూడా తమ వంతుగా ఆర్థిక సహాయాన్ని అందజేసి మానవతా దృక్పథాన్ని చాటుకున్నారు. అందరు కలిసి సేకరించిన మొత్తం దాదాపుగా రూ. 1.90 లక్షలను అమరులైన ఉద్యోగుల కుటుంబ సభ్యులకు బుధవారం ఫిక్స్ డిపాజిట్ చేయించారు. ఈ సందర్భంగా బేగంపేట ఉన్నత పాఠశాల ఒక సైన్స్ కార్యక్రమానికి హాజరైన సిద్దిపేట జిల్లా విద్యాశాఖ అధికారి ఈ.శ్రీనివాస్ రెడ్డి, విషయం తెలుసుకొని ఉపాధ్యాయులను, వాలంటీర్లను అభినంధించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓలు కాంప్లెక్స్ హెడ్మాస్టర్లు స్కూల్ అసిస్టెంట్లు ఉపాధ్యాయులు సిఆర్పిలు ఎంఐఎస్‌లు, ప్రతి ఒక్కరు తమకు తోచినంత అందజేసి ఇంకా మానవత్వం ఉందని నిరూపించుకున్నారు. బాధిత కుటుంబాలకు విపత్కర సమయంలో తాము తోడుంటామని, పిల్లలు బాగా చదువుకునే విధంగా చూసుకోవాలని వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పించారు. పిల్లల చదువులకై అవసరమైతే తామంతా సహాయం చేయడానికి సిద్ధంగా ఉన్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓలు ఉదయ భాస్కర్ రెడ్డి, వెంకట్ రాములు, సత్యనారాయణ రెడ్డి, పిఆర్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి శశిధర్ శర్మ , లయన్స్ ఇంటర్నేషనల్ 320 డి గవర్నర్ లయన్ అమర్నాథ్ రావు, మల్లికార్జున్, పి ఆర్ టి యు మర్కుక్ మండల అధ్యక్షులు శ్రీనివాసరావు, లయన్ రమణారావు, ములుగు ఎమ్ఐఎస్ టి వెంకటేష్, రాయపోల్ సిఆర్పి వడ్డేపల్లి యాదగిరి , సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు యాదగిరి, రాష్ట్ర నాయకులు సంపత్ , రాజు సంతోష్ రెడ్డి, ఎల్లం కనకయ్య, ఉపాధ్యాయులు నరేందర్, శ్రీధర్ రెడ్డి, నరసింహ బేగంపేట ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ కుతంత్ర పాలనను తిరస్కరించిన పట్టభద్రులు



నవతెలంగాణ-గజ్వేల్

తెలంగాణలో మూడు ఎమ్మెల్సీ స్థానాలకు జరిగిన ఎన్నికల్లో బీజేపీ రెండింటిని కైవసం చేసుకున్న సందర్భంగా గజ్వేల్ పట్టణంలో అంబేద్కర్, ఇందిరా పార్క్ చౌరస్తాలో గజ్వేల్ పట్టణ, మండల శాఖ ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు టపాకాయలు కాల్చి మిఠాయిలు పంచుకొని సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షులు దేవులపల్లి మనోహర్ యాదవ్, మండల అధ్యక్షులు పంజాల అశోక్ గౌడ్, ఉపాధ్యక్షులు కుడిక్యాల రాములు, అసెంబ్లీ కన్వీనర్ సాయి బాబా, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు నత్తి శివకుమార్, మనోహరబాద్ మండల పార్టీ అధ్యక్షులు వెంకటేష్ గౌడ్, సీనియర్ నాయకులు నాయిని సందీప్ కుమార్, మాధ్గురి నరసింహ ముదిరాజ్, మైస విజయ్, దువ్వల రాజు, నరేంద్ర చారి, వడ్డేపల్లి ప్రసాద్, తలారి రాజు, దుబ్బకుంట భక్తమాల, వ్యాసభట్టు వేణుగోపాల్, సంగేపు అనిల్, లక్ష్మణ్, సురేష్, ఎల్ల మధు, దుద్దెడ గణేష్, రాజేశ్వర్ చారి తదితరులు పాల్గొన్నారు.

ఇన్స్పైర్ అవార్డ్స్‌కు సెయింట్ మేరీస్ విద్యార్థుల ఎంపిక



నవతెలంగాణ-గజ్వేల్ రూరల్

2024-25 ఇన్స్పైర్ అవార్డుకు సెయింట్ మేరీస్ విద్యార్థులు ఎంపిక కావడం హర్షించదగ్గ విషయమని స్కూల్ కరస్పాండెంట్ గోపు ఇన్నారెడ్డి అన్నారు. గురువారం స్కూల్ విద్యార్థులను యజమాన్యం అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయస్థాయిలో భారత ప్రభుత్వం ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాల స్థాయిలో ప్రతి సంవత్సరం నిర్వహించే ఇన్స్పైర్ అవార్డ్స్‌కు స్కూల్ విద్యార్థులు ఎంపికవడం సంతోషకరమన్నారు. 2024-2025 విద్యా సంవత్సరానికి సెయింట్ మేరీస్ విద్యానికేతన్ హై స్కూల్ ప్రజ్ఞాపూర్ కు చెందిన ఎస్ఎస్సి, సీబీఎస్ఈ కి చెందిన నాలుగు ప్రాజెక్టులు ఎంపిక కావడం జరిగిందన్నారు. ఇన్స్పైర్ అవార్డుకు ఎంపికైన వారు దాసరి అనిల్ (8వ తరగతి), బొమ్మల్ల స్నిగ్ధ (ఏడవ తరగతి), తాళ్ళ శ్రీహస్ (ఏడవ తరగతి)లు ఈ నాలుగు ప్రాజెక్టులు చేశారన్నారు. మార్థ నందన్ (ఏడవ తరగతి) వ్యవసాయ రంగానికి ప్రమాదాల రక్షణ కొరకు చేసిన ప్రాజెక్టులు ఎంపిక కావడం ఎంతో గర్వకారణంగా ఉందన్నారు. ఎంపికైన విద్యార్థులను గైడ్ టీచర్లను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్స్ కాటరాయప్ప, విజయపాల్ రెడ్డి,విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీల కైవసంపై సంబురాలు



నవతెలంగాణ-బెజ్జంకి

కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్ పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీగా చిన్నమైల్ అంజిరెడ్డి, ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా మల్కా కొంరయ్య ఎన్నికవ్వడం పట్ల ఆ పార్టీ నాయకులు సంబురాలు చేసుకున్నారు. బీజేపీ మండలాధ్యక్షు లు కొలిపాక రాజు అధ్వర్యంలో బీజేపీ శ్రేణులు బాణసంచాలు కాల్చి, స్వీట్స్ పంపిణీ చేస్తూ గురువారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద సంబురాలు నిర్వహించారు. అనంతరం మండల కేంద్రంలోని ప్రధాన రోడ్డుపై భారీ ర్యాలీ నిర్వహించారు. నాయకులు కరివేద మహిపాల్ రెడ్డి, మండల బీజేపీ శ్రేణులు పాల్గొన్నారు.

మృత దేహానికి ఘన నివాళులు



మండల పరిధిలోని ముత్తన్నపేట గ్రామ బూత్ అధ్యక్షుడు గాజ రవి మృతి చెందగా మండల బీజేపీ శ్రేణులు మృత దేహంపై పార్టీ జెండా కప్పి ఘన నివాళులర్పించారు. అనంతరం మృతుని కుటుంబ సభ్యులను ఓదార్చి భరోసానిచ్చారు.

మృతుడి కుటుంబానికి ఆర్థికసాయం



నవతెలంగాణ-మర్కుక్

మండల పరిధిలోని దామరకుంట గ్రామానికి చెందిన నాళపల్లి పెంటయ్య (86) అనారోగ్యంతో ఇటీవల మృతిచెందాడు. గురువారం బీఆర్ఎస్ బీసీ సెల్ మర్కుక్ మండలాధ్యక్షులు, ముదిరాజ్ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మ్యాకల కనకయ్య ముదిరాజ్ బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, మర్కుక్ మాజీ సర్పంచ్ అచ్చంగారి భాస్కర్‌తో కలసి ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో దామరకుంట మాజీ సర్పంచ్ మాధరి గాయిత్రి బాలనర్సయ్య, నాయకులు బి.రాజు, మాదరి రాజు, లింగ యాదయ్య, తదితరులున్నారు.

నర్సరీలలో మొక్కల పెంపకం వేగవంతం చేయాలి

- డిఎల్‌పిఓ వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-మద్దూరు



నర్సరీలలో మొక్కల పెంపకం వేగవంతం చేయాలని డిఎల్‌పిఓ వెంకటేశ్వర్లు కోరారు. ఈ సందర్భంగా మద్దూరు మండలంలోని రేబర్తి, గ్రామంలోని పల్లె ప్రగతి, పల్లె ప్రకృతి వనాన్ని, గ్రామపంచాయతీ రికార్డులను ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామాలలో నర్సరీలలో మొక్కల పెంపకాన్ని వేగవంతం చేసి మొక్కలను అందుబాటులోకి తీసుకురావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మాధవ్ జాదవ్, తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలి

యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నేత పూజల గోపికృష్ణ

నవతెలంగాణ-సిద్దిపేట



విద్యార్థులకు పరీక్షల సమయం, రంజాన్, ఉగాది పండుగల వేల విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలని యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నేత పూజల గోపికృష్ణ విద్యుత్ అధికారులను కోరారు. ప్రజలకు, రైతులకు, విద్యార్థులకు విద్యుత్ సరఫరాలో ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఎస్ ఈ చంద్రమోహన్, డి ఈ టి శ్రీనాథ్, లక్ష్మి నారాయణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు జనార్ధన్ రెడ్డి, సాయి ప్రతాప్, బబ్బు, నవీన్, రాకేష్, శ్రీనివాస్, ప్రవీణ్, పవన్, అనిల్, తదితరులు పాల్గొన్నారు.

ఆసుపత్రి నుంచి పరీక్ష కేంద్రానికి చేరుకున్న విద్యార్థి

- ఇంటర్ విద్యార్థినికి చాతి నొప్పి

నవతెలంగాణ-మద్దూరు



కస్తూర్బా గాంధీ పాఠశాలలో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థి కుందారపు ఆకృతికి బుధవారం సాయంత్రం తీవ్ర చాతి నొప్పి రావడంతో ఉపాధ్యాయురాళ్లు విద్యార్థిని తండ్రికి సమాచారం అందించారు. దీంతో తండ్రి కుందారపు చంద్రమౌళి పాఠశాలకు చేరుకొని ఆకృతిని సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్లి వైద్యం చేయించారు. గురువారం ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం పరీక్షలు ప్రారంభమవుతుండడంతో ఆసుపత్రి నుంచి ఆకృతి అనారోగ్యాన్ని కూడా లెక్కచేయకుండా తండ్రి సహాయంతో మద్దూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని పరీక్ష కేంద్రానికి హాజరై పలువురికి ఆదర్శంగా నిలిచింది. అనారోగ్యాన్ని లెక్కచేయకుండా పరీక్షకు హాజరైన ఆకృతిని పలువురు అభినందించారు.

ప్రశాంతంగా రెండో సంవత్సరం పరీక్షలు

నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం ఇంటర్ రెండో సంవత్సరం పరీక్షలు ప్రారంభం అయ్యాయి. అక్కెనపల్లి ఆదర్శ పాఠశాల, నర్మెట కేజీ బీవీ, నంగునూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల మొత్తం కలిపి 164 మంది విద్యార్థులకు గాను 162 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. రెండో సంవత్సరం పరీక్షలను జ్యోతి, వెంకట్ ,ముత్యం లు పర్యవేక్షించారు.

నిరుపేద వధువుకు పుస్తె మట్టెలు అందజేత



నవతెలంగాణ-నంగునూరు : మండలం ఘనపూర్ గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన తాటికొండ రమేశ్ -స్వప్న కుమార్తె అక్షయ వివాహానికి పీఏసీఎస్ డైరెక్టర్ కరెడ్ల వెంకట్ రెడ్డి పుస్తె మట్టెలు అందజేశారు. డైరెక్టర్ ఉదార స్వభావాన్ని చాటుకున్నారు. తాటికొండ రమేశ్ కుటుంబ సభ్యులు వెంకట్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

జిజ్ఞాసా విద్యార్థులను అభినందించిన ప్రిన్సిపాల్



నవతెలంగాణ-సిద్దిపేట

ఆన్లైన్ షాపింగ్ పై వినియోగదారుడి అభిప్రాయం అనే అంశంపై రూపొందించబడిన జిజ్ఞాసా ప్రాజెక్టు రాష్ట్ర స్థాయిలో ప్రజెంటేషన్ చేసినందుకు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి సునీత విద్యార్థులను, పర్యవేక్షకురాలు ఆర్ ప్రమీలను అభినందించారు. ఈ కార్యక్రమంలో వాణిజ్య శాస్త్ర విభాగ అధిపతి డా. గోపాల సుదర్శనం, జిజ్ఞాస కోఆర్డినేటర్ డా. శ్రద్దానందం, కళాశాల వైస్ ప్రిన్సిపల్ డా. పి అయోధ్య రెడ్డి, ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు.

బద్దిపడగ శివాలయంలో ప్రత్యేక పూజలు



నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు మండలం బద్దిపడిగ గ్రామ శివారులో ఉన్న రాజా రాజేశ్వర దేవాలయంను సిద్దిపేట నియోజకవర్గ ఇంచార్జి పూజల హరి కృష్ణ దర్శించుకున్నారు. ప్రత్యేక పూజల చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ రాజ రాజేశ్వరుని ఆశీస్సులు తెలంగాణ ప్రజలపై, సిద్దిపేట నియోజకవర్గ ప్రజలపై ఉండాలని, ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని వేడుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో అన్ని వర్గాల వారు సంతోషంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి దేవులపల్లి యాదగిరి, కాంగ్రెస్ మండల అధ్యక్షులు తప్పెట శంకర్ తదితరులు పాల్గొన్నారు.

నీటిని విడుదల చేయడంతో రైతుల్లో సంతోషం

నవతెలంగాణ-మర్కుక్



కొండ పోచమ్మ ప్రాజెక్టు గజ్వేల్ మండల పరిధిలోని సంపుహౌజ్ నుంచి నీటిని విడు దల చేసి చేబర్తి, అంగడి కిష్టా పూర్, మర్కుక్, శిగిరిపల్లి గ్రామ రైతులను ఆదుకోవాలని రైతులు మెదక్ ఎంపీ రఘునందన్ రావు కు బీజేపీ నాయకులు వినతి పత్రం అందజేశారు. బీజేపీ మర్కుక్ మండలాధ్యక్షులు సాయిరెడ్డి రాంరెడ్డి లు చేసిన వినతి మేరకు ఎంపీ నీటి పారుదల అధికారులతో మాట్లాడారు. దీంతో గురువారం ఆదికారులు కాలువలో నీళ్లను వదలడంతో రైతన్నలు అనందం వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులకు, వివిధ పార్టీల రాజకీయ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

మద్యం బాబులకు జరిమానా

- సిద్దిపేట ట్రాఫిక్ సిఐ ప్రవీణ్

నవతెలంగాణ-సిద్దిపేట అర్బన్



మద్యం సేవించి వాహనాలు నడిపిన ఆరుగురిని సిద్దిపేట స్పెషల్ సెకండ్ క్లాస్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ కాంతారావు న్యాయ మూర్తి ముందు పోలీసులు హాజరుపరిచారు. విచారణ చేసి వారికి రూ.8,500 ల జరిమానా విధించినట్లు ట్రాఫిక్ సిఐ ప్రవీణ్ కుమార్ గురువారం తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, రోడ్డు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకై ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించనున్నట్లు తెలిపారు.

దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

- పిల్లలు, మహిళల రక్షణకు మేమున్నామని భరోసా కల్పించాలి
- కౌన్సిలింగ్ నిర్వహించే సమయంలో జాగ్రత్త చర్యలు తీసుకోవాలి
- సిద్దిపేట పోలీస్ కమిషనర్ అనురాధ

నవతెలంగాణ-సిద్దిపేట అర్బన్

మహిళలు, పిల్లలను ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మౌనం వీడి వెంటనే ధైర్యంగా పోలీసులకు ఫిర్యాదు చేయాలని సిద్దిపేట పోలీస్ కమిషనర్ అనురాధ అన్నారు. గురువారం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో షీటీమ్, భరోసా స్నేహిత సిబ్బందితో మహిళల పిల్లల రక్షణ గురించి తీసుకుంటున్న చర్యల పై ఆమె సమీక్ష సమావేశం నిర్వహించి మాట్లాడారు. గుడ్ టచ్, బాడ్ టచ్ గురించి పిల్లలకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని సూచించారు. పిల్లలతో వారికి అర్థమయ్యే భాషలో మాట్లాడి వారి బాగోగులు తెలుసుకోవాలన్నారు. హాట్ స్పాట్స్ రోజుకు మూడు, నాలుగు సార్లు సందర్శించాలన్నారు. షీటీమ్, భరోసా, స్నేహిత సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వహించి మహిళల పిల్లల రక్షణకు పెద్దపీట వేయాలన్నారు.. షీటీమ్ సిబ్బంది మీ సహాయం కోసం వచ్చే మహిళలు పిల్లల పట్ల గోప్యత పాటించాలని సూచించారు. సంబంధిత ఏసీపీలు వారానికి ఒక రోజు షీ టీమ్ నిర్వహిస్తున్న కార్యక్రమాలపై మానిటర్ చేయాలన్నారు. షీ టీమ్స్ మరింత సిబ్బందిని కేటాయించాలని ఎస్బి ఇన్స్పెక్టర్స్‌కు సూచించారు. స్కూల్స్,కాలేజీలకు వెళ్లినప్పుడు పిల్లల మానసిక పరిస్థితి గురించి అంచనా వేసి వారికి అర్థమయ్యే భాషలో మాట్లాడి వారి యొక్క బాగోగులు తెలుసుకోవాలన్నారు. ఉపాధ్యాయులు పిల్లల పట్ల ప్రవర్తిస్తున్న తీరును పిల్లలను అడిగి తెలుసుకోవాలన్నారు..మహిళలకు, ఆడపిల్లలకు షీటీమ్ రక్షణ కల్పిస్తుందని భరోసా ఇచ్చే విధంగా విధులు నిర్వహించాలన్నారు. స్కూల్‌లలో కాలేజీలలో షీటీమ్ కార్యక్రమాలు అయిపోయిన తర్వాత సంబంధిత టీచర్లతో, పిల్లలతో కాసేపు సరదాగా మాట్లాడి వారి సమస్యలు తెలుసుకోవాలన్నారు. సంబంధిత స్కూల్ టీచర్లు కూడా స్కూల్ కు వచ్చే అమ్మాయిలలో ఏమైనా ప్రవర్తనలో మార్పు వస్తే వెంటనే సంబంధిత షీటీమ్ సిబ్బందికి తెలియపరచాలన్నారు. వాట్సాప్ ఫేస్బుక్, ఇంస్టాగ్రామ్, యూట్యూబ్ రీల్స్ తదితర సోషల్ మీడియాలను చూడకుండా ఉండే విధంగా తల్లిదండ్రులు. యుక్త వయసులో తీసుకున్న నిర్ణయాలు భవిష్యత్తును అంధాకారంలోకి నెట్టేస్తాయన్నారు. షీటీమ్, భరోసా సిబ్బంది అవగాహన కార్యక్రమాలు నిర్వహించేటప్పుడు ఫోక్సో కేస్ స్టడీలను తెలియపరచి అవగాహన కల్పించాలని సూచించారు. ఈవ్ టీజింగ్ జరిగే హాట్స్పాట్ వద్ద ప్రత్యేక నిఘా ఉంచాలని సూచించారు. షీటీమ్ కంప్లైంట్ బాక్సులు ఏర్పాటు చేయాలని మహిళా ఇన్స్పెక్టర్ దుర్గాకు సూచించారు. షీటీమ్ జిల్లా నెంబర్, షీటీమ్ సిబ్బంది నెంబర్లు కాలేజీలు స్కూల్‌ల వద్ద పిల్లలకు కనబడే విధంగా చిన్న చిన్న బోర్డ్స్ ఏర్పాటు చేయాలని తెలిపారు. అసాంఘిక కార్యక్రమాలు నిర్వహించకుండా తగు చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా దేవాలయాలు, కోమటి చెరువు, పాండవుల చెరువు, ఆక్సిజన్ పార్క్, రాజీవ్ పార్క్, అర్బన్ పార్క్,, బస్టాండ్ల వద్ద, స్కూల్లో కాలేజీల వద్ద ప్రత్యేక నిఘా



సాధించాలన్నారు. భరోసా సెంటర్ సిబ్బంది కూడా తరచుగా షీటీమ్ కార్యక్రమంలో పాల్గొని మైనర్ అమ్మాయిలకు అందిస్తున్న సేవల గురించి వివరించాలని సూచించారు. ప్రజల రక్షణకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవలు అందించాలని సూచించారు. మైనర్ అబ్బాయిలు అమ్మాయిలు కనబడితే కౌన్సిలింగ్ నిర్వహించాలని సూచించారు. కౌన్సిలింగ్ నిర్వహించే సమయంలో అన్ని జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ దుర్గ, ఎస్బి ఇన్స్పెక్టర్ కిరణ్, సిద్దిపేట, గజ్వేల్, హుస్నాబాద్, మూడు డివిజన్ల షీటీమ్ సిబ్బంది, సిద్దిపేట భరోసా సెంటర్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

కాళేశ్వరం ప్రాజెక్టుపై తప్పుడు ప్రచారం మానుకోవాలి

నవతెలంగాణ-నంగునూరు

కాళేశ్వరం ప్రాజెక్టు దండుగ అని తప్పుడు ప్రచారాలు చేసిన కాంగ్రెస్ నాయకులు నేడు కాళేశ్వరం నీళ్ళు రంగనాయక సాగర్‌లోకి మేమే తెచ్చామని గొప్పలు చెప్పుకోవడం సిగ్గు చేటని మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి, సొసైటీ చైర్మన్ కోల రమేశ్ గౌడ్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆనగోని లింగం గౌడ్‌లు అన్నారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. తపాస్ పల్లి రిజర్వాయర్ ద్వారా కమలాయపల్లి, అర్జున్ పట్ల, ఆకునూరు, జాలపల్లి గ్రామాలకు డి- 3 కాలువ ద్వారా సాగు నీరు అందించేలా చర్యలు చేపట్టాలి. కానీ నంగునూరు మండల రైతుల నోట్లో మట్టి కొట్టి రంగనాయక సాగర్ నీటిని మద్దూరు మండలంలోని గ్రామాలకు మళ్ళించే ప్రయత్నాలను కాంగ్రెస్ నాయకులు విరమించుకోవాలన్నారు. బుధవారం భువనగిరి పార్లమెంటు సభ్యులు కమలాయపల్లి గ్రామాన్ని సందర్శించి మండలానికి ఆర్ఎంసి ద్వారా వచ్చే ఎల్ డి-10 కెనాల్ సందర్శనలో భాగంగా కమలాయిపల్లి గ్రామ శివారులో నుంచి కాల్వ పోతుందన్నారు., ఆ ప్రాంతంలో ఓటిని నిర్మించి మద్దూరు మండలంలోని ఐదు గ్రామాలకు సాగునీరు ఇవ్వాలని అధికారులకు ఆయన ఆదేశించడం సమంజసం కాదన్నారు. మండలంలోని ఎల్ డి-10 కెనాల్ నిర్మించి సాగునీరు అందించేందుకు పొందుపరచబడిన 10



గ్రామాలకు కూడా సాగునీరు సరిగా అందకపోవడంతో పంట పొలాలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అరకొరగా వచ్చే సాగు నీరును కాంగ్రెస్ నాయకులు మళ్ళించే ప్రయత్నాలు చేయవద్దన్నారు. అవసరమైతే తపాస్ పల్లి రిజర్వాయర్ నుంచి మద్దూరు మండలంలోని గ్రామాలకు సాగునీరు అందేలా చర్యలు చేపట్టాలని వారు కోరారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రాగుల సారయ్య, సీనియర్ నాయకులు దువ్వల మల్లయ్య, బద్దిపడగ కిష్టారెడ్డి, రాజిరెడ్డి, పురేందర్, మహేందర్ గౌడ్, నాగేందర్, ఉల్లి మల్లయ్య, అజీజ్, సతీశ్ గౌడ్, రాము తదితరులు పాల్గొన్నారు.

30 టన్నుల అక్రమ ఇసుక డంపు స్వాధీనం

- నలుగురిపై కేసు నమోదు చేసిన పోలీసులు



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్ పట్టణ శివారులో ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమంగా డంపు చేసిన ఇసుకను గురువారం సిద్దిపేట టాస్క్ ఫోర్స్, హుస్నాబాద్ పోలీసులు 30 టన్నుల ఇసుకను స్వాధీనం చేసుకున్నారు. మేడబోయిన రాజు, కేశవేణి రమేష్, ఎర్వ శేఖర్, ఎల్కతుర్తి గణేష్‌లపై కేసు నమోదు చేసినట్లు టాస్క్‌ఫోర్స్ అధికారులు తెలిపారు. హుస్నాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని శ్రీరాములపల్లి, నాగారం గ్రామ శివారులో మినీ టిప్పర్స్‌లలో పై నిందితులు ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్నారని నమ్మదగిన సమాచారంపై టాస్క్ ఫోర్స్ , హుస్నాబాద్ పోలీసులు దాడి చేసి పట్టుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక, పిడిఎస్ రైస్, మొరము, మట్టి అక్రమ రవాణా చేసిన పేకాట, జూదం, గంజాయి ఇతర మత్తు పదార్థాలు విక్రయించినా, కలిగి ఉన్నా, చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్నటు సమాచారం ఉంటే వెంటనే సిద్దిపేట టాస్క్ ఫోర్స్ ఆఫీసర్స్ 8712667445 ఆఫీసర్స్ 8712667447, 8712667446, నెంబర్లకు సమాచారం అందించాలని కోరారు. సమాచారం అందించిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని తెలిపారు.



సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన

- నియోజకవర్గ ఇన్చార్జి పూజల హరికృష్ణ

నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు మండలం ఘనపూర్ గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో మంజూరైన సీసీ రోడ్ల నిర్మాణం పనులకు సిద్దిపేట నియోజకవర్గం ఇంచార్జి పూజల హరికృష్ణ శంకుస్థాపన చేశారు. ఘనపూర్ గ్రామస్తులు గ్రామానికి రూ.20 లక్షల నిధులు మంజూరు కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. పూజల హరికృష్ణకు స్వాగతం పలికి సన్మానించారు. గ్రామస్తులు గ్రామానికి కావలసిన తాగునీటి అవసరాల కోసం ఒక బోరును, చిన్న పిల్లల కోసం అంగ న్వాడి స్కూల్‌ను, గ్రామానికి ప్రయాణం కొరకు ఆర్టీసీ బస్సు కావాలని హరికృష్ణను కోరారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాగవుతల గ్రామాలను బీఆర్ఎస్ నాయకులు పట్టించుకోలేదని వాపోయారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి దేవులపల్లి యాదగిరి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తప్పెట శంకర్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, బొమ్మల యాదగిరి, కౌన్సిలర్ ఎల్లం



యాదవ్, భాస్కర్, వెంకట్ రెడ్డి, బాగు శ్రీకాంత్ యాదవ్, ముస్త్యాల యాదగిరి, గాండ్ల రమేశ్, రాగుల కృష్ణ, తిరుపతి, బొల్లు సంజీవ్, బొజ్జ శేఖర్,పంగ రాజశేఖర్ రెడ్డి, రాజేశ్, బంగారు నర్సింలు, రాజేశం,బాలయ్య, కృష్ణ, రాజులు పాల్గొన్నారు,

తెలంగాణ ప్రజల మనసు గెలిచిన ప్రసన్న హరికృష్ణ

నవతెలంగాణ-సిద్దిపేట



ఎమ్మెల్సీ ఎన్నికల్లో రెండు జాతీయ పార్టీలతో పోటీ పడిన ప్రసన్న హరికృష్ణ ప్రజల మనసును గెలిచారని ప్రసన్న హరికృష్ణ టీం సిద్దిపేట, మెదక్ జిల్లాల ఇంచార్జి డాక్టర్ తుమోజు జగదీశ్వరా చారి అన్నారు. రెండు ప్రధాన జాతీయ జాతీయ పార్టీలతో పోటీపడి, ప్రధాన పార్టీ అభ్యర్థులకు ముచ్చెమటలు పట్టించి ప్రసన్న హరికృష్ణ దాదాపు సమానమైన ఓట్లు సాధించారన్నారు. ధన రాజకీ యాల నుండి ప్రజా స్వామ్య రక్షణ కోసం పోటీలో నిలిచార న్నారు. ఓటుకు నోటు అనేది భవి ష్యత్ రాజకీయాల్లో ఉండకూ డదని, పట్ట భద్రు ల ఎన్నికల ద్వారా ప్రత్యక్ష రాజకీయా లలోకి అడుగుపెట్టా డన్నారు. మొదటి సారి ఎన్నికల్లో నిలబ డి దాదాపు 60,146 మొదటి ప్రాధా న్యతా ఓట్లను సంపాదించి ప్రజల మన సు గెలిచారన్నారు. డబ్బులు, మద్యం లేని రాజకీయాలను ప్రోత్సహించాలని ప్రసన్న హరికృష్ణకు ఓటేసిన ఓటర్లకు కృతజ్ఞతలు తెలిపారు.

అక్రమంగా రవాణా చేస్తున్న రేషన్ బియ్యం స్వాధీనం

- చట్ట వ్యతిరేకమైన కార్యక్రమాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవు
- సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీసులు

నవతెలంగాణ-సిద్దిపేట అర్బన్ :అక్రమంగా రవాణా చేస్తున్న 40 క్వింటాళ్ల ప్రభుత్వ రేషన్ బియ్యంను సిద్దిపేట టాస్క్ ఫోర్స్‌లు చిన్నకోడూరు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. స్టార్ స్పోర్ట్స్ పోలీసులు మాట్లాడుతూ చిన్నకోడూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని సికింద్రాబాద్ గ్రామంలో అనరాశి సంపత్ మొక్కల నరసయ్య ఇంటిలో ప్రభుత్వ రేషన్ బియ్యం అక్రమంగా దాచి పెట్టారని, నమ్మదగిన సమాచారం రాగా సిద్దిపేట ట్రాన్స్పోర్ట్ పోలీసులు చిన్నకోడూరు పోలీసులు సంయుక్తంగా వెళ్లి రేషన్ బియ్యం పట్టుకున్నారు. ఈ సందర్భంగా చిన్నకోడూరు పోలీసులు కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించినట్లు తెలిపారు. పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక, పిడిఎస్ రైస్‌ను అక్రమ రవాణా చేసినా, నిలువ ఉంచినా చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



మిలియన్ మార్చ్‌డేను జయప్రదం చేయాలి

- టి యు ఏ సి చైర్మన్ సుల్తాన్ యాదగిరి

నవతెలంగాణ-గజ్వేల్

గ్రేట్ తెలంగాణ మిలియన్ మార్చ్‌డేను జయప్రదం చేయాలని టి యు జేఏసి చైర్మన్ సుల్తాన్ యాదగిరి అన్నారు. దీనికి సంబంధించిన కరపత్రంను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సుల్తాన్ యాదగిరి మాట్లాడుతూ.. 2011 మార్చి 10 న సీమాంధ్ర దోపిడీ పాలనపై తెలంగాణ ప్రజలు తిరుగుబాటు జెండా ఎత్తిన రోజని, తెలంగాణ ప్రజలు తెగించి తెగువతో పోరాడారని తెలిపారు. తెలంగాణ ఉద్యమ అకాంక్షలను, ఉద్యమకారుల గోడును మాజీ సీఎం కెసిఆర్ విస్మరించి తెలంగాణను విధ్వంసం చేశాడని మండి పడ్డారు. టియుజేఏసీ సెక్రటరీ జనరల్ తుమ్మల ప్రఫుల్ రాంరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఉద్యమ కారులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. 250 గజాల ఇంటి స్థలం, రూ.30 వేల గౌరవ వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జేఏసి సెక్రెటరీ జనరల్ ప్రఫుల్ రాంరెడ్డి, కళ్ళెపు చంద్రన్న ప్రసాద్, కళాకారుల వేదిక పెద్ద యాదగిరి, డోలక్ యాదగిరి, పత్తిపాటి లక్ష్మీకాంతమ్మ, గంగిరాజ్, కనుకప్రసాద్, కె రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



రైతులకు సాగునీరు అందించాలని మంత్రికి ఎంపీ వినతి

నవతెలంగాణ-మద్దూరు

చేర్యాల మండలంలోని కమాలాయపల్లి, అర్జునపట్ల, అకునూరు, దూల్మిట్ట మండలంలోని జాలపల్లి, లింగాపూర్, దూల్మిట్ట గ్రామాలకు సాగునీరు అందించాలని భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, మద్దూరు మాజీ జడ్పిటిసి గిరి కొండల్ రెడ్డితో కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రంగనాయకసాగర్ డి-10 కెనాల్ నుంచి గండిరామవరం రిజర్వాయర్ ద్వారా బయ్యన్న చెరువు నుంచి కొండాపూర్ గ్రామానికి సాగునీరు అందించాలని. చేర్యాల పెద్దచెరువు లోకి నీరు అందించాలని వినతి పత్రం అందించినట్లు తెలిపారు. వెంటనే మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి స్పందించి సిద్ది పేట, వరంగల్ సి.ఈ. హరిరాం, శ్రీనివాస్ రెడ్డిలను ఆదేశించి నట్లు వారు తెలిపారు. జె చొక్కరావు ఎత్తి పోతల పథకం ఫేజ్-3 కింద మొదలుపెట్టిన రామప్ప- ధర్మసాగర్ టన్నెల్ పనులు పూర్తి కావొచ్చినందున పేజ్-3 మోటార్ ప్రారంభించి తద్వారా గండిరామారం, బొమ్మకూర్, వెల్దండ, తపాస్ పల్లి రిజర్వాయర్ ద్వారా సాగు నీరు అందించాలని అధికారులను ఆదేశిచడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో చేర్యాల మాజీ జెడ్పిటిసి కొమ్ము నర్సింగరావు, జనగామ జిల్లా యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ చెట్కూ రి కమలాకర్ యాదవ్, చేర్యాల కౌన్సిలర్ చెవిటి లింగం ఏఎంసి డైరెక్టర్ సింగపాక కుమార్, తాళ్లపల్లి నర్సింలు, జగ్గా రెడ్డి, నగరాజం, చోటేమియ, బాబు, కయాం పులకెళ్ళినప్పడైతే మండల నాయకులు కొల్పులా యాదగిరి, నర్సింహులు, కనకయ్యా, ఐలయ్య, స్వామి, శ్రీనివాస్ అర్జునపట్ల, కమలాయపల్లి గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు



ప్రతి గ్రామంలో ఓ యజ్ఞంలా గోటి తలంబ్రాల దీక్ష

నవతెలంగాణ-గజ్వేల్



భద్రాచల సీతారాముల కళ్యానానికి గోటి తలంబ్రాలు అందించాలనే సంకల్పంతో గ్రామ, గ్రామాన గోటి తలంబ్రాల దీక్షను అద్భుతంగా నిర్వహిస్తుంది. గజ్వేల్ పట్టణంలోని శ్రీరామకోటి భక్త సమాజం ధార్మిక సేవా సంస్థ వారు. ప్రతి భక్తుడు కూడా రామనామ స్మరణ చేస్తూ గోటితో వడ్లను ఒలిచి వాటిని తలం బ్రాలుగా మార్చి సంస్థ అధ్యక్షులు రామకోటి రామరాజుకు అక్కడే అందజేస్తున్నారు. మేము భద్రాచలం వెళ్లలేక పోయి నా మేము భక్తితో ఒలిచి అందిస్తున్న తలంబ్రాలు భద్రాచల సీతారాముల పాదాల వద్దకు చేరడం తాము చేసుకున్న ఎన్నో జన్మల పుణ్యఫలం అని భక్తులు ఆనందాన్ని వ్యక్త పరుస్తున్నారు. ఈ సంవత్సరం భద్రాచల సీతా రాముల కల్యానానికి 250 కిలోల గోటి తలంబ్రాలను అందించాలనే దృఢ సంకల్పంతో నిర్వహిస్తున్న ఈ మహాయజ్ఞంలో ప్రతి భక్తుడు పాల్గొంటున్నారని సంస్థ అధ్యక్షులు రామకోటి రామరాజు తెలిపారు. గోటి తలంబ్రాలు కావలసిన వారు రామకోటి కార్యాలయంలో సంప్రదించాలని కోరారు.